17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
30 శనివారం, మార్చి 2024 పేజీలు: 08

# కోగటంలో పుత్తా ప్రచారం



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండలంలోని కోగటం గ్రామంలో భారీ బందోబస్తు మధ్య కమలాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తన యుడు పుత్తా చైతన్య రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఇరువురు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివ రించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ప్రతి ఓటరు ఒక సైనికుడై తమ తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. కమలాపురం నియోజకవర్గంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని పార్టీ అధికారంలోకి రాగానే అన్నిటిపై దృష్టి సారిస్తామన్నారు. ప్రచారంలో ప్రతి ఓటరును కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి సొంత గ్రామమైన కోగటంలో శు క్రవారం ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## రాజంపేట బరిలో
# సుగవాసి సుబ్రమణ్యం



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా సుగవాసి సుబ్రహ్మణ్యం ను టిడిపి అధిష్టానం బరిలోకి దింపింది. శుక్రవారం ఆఖరి విడత అభ్యర్థుల ప్రకటనలో భాగంగా రాజంపేట స్థానానికి మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ రాయుడు కుమారుడు సుబ్రహ్మణ్యం అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం కావడం, ఎంపీ పరిధిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకున్న సమయంలో పొత్తులో భాగంగా ఎంపీ సీటు బిజెపికి పోవడంతో ఆయనను రాజంపేట అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు అధిష్టానం అభ్యర్థిగా రంగంలోకి దించింది. రాజంపేట అసెంబ్లీ టిడిపి టికెట్ కోసం రాజంపేట టిడిపి ఇన్చార్జ్ బత్యాల చెంగల్రాయుడుతో పాటు, అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు, రాజంపేటకు చెందిన పోలి సుబ్బారెడ్డి, మేడ విజయ శేఖర్ రెడ్డి లు తీవ్రంగా ప్రయత్నించినా అధిష్టానం మాత్రం సుగవాసి సుబ్రహ్మణ్యం కు టికెట్ కేటాయించింది. రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా టిడిపి తరఫున పోటీ చేయబోతున్న సుబ్రహ్మణ్యం అనుచరులు మాత్రం సంబరాలలో మునిగిపోయారు.

## కడప పార్లమెంట్ బరిలో
# భూపేష్ రెడ్డి



**ప్రస్తుతం జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు**

**యువ నేతను పార్లమెంట్ బరిలో దింపడంపై పలువురి హర్షం**

కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఎట్టకేలకు కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థిని అధిష్టానం ప్రకటించింది. శుక్రవారం ప్రకటించిన కడప ఎంపీ బరిలో జమ్మలమడుగు టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని ప్రకటించారు. గత కొన్ని సంవత్సరాలుగా జమ్మల మడుగు నియోజకవర్గ ఇన్చార్జిగా పని చేస్తూ, ఆ నియోజకవర్గంలో మంచి పట్టు సాధించిన భూపేష్ రెడ్డి పొత్తులో భాగంగా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం బిజెపికి వెళ్లడం, బిజెపి తరఫున భూపేష్ రెడ్డి చిన్నాన్న మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి బరిలోకి దిగడంతో భూపేష్ రెడ్డి జమ్మలమడుగు బరిలోకి అవకాశం కోల్పోయారు. అయితే జమ్మల మడుగులో టిడిపి బలోపేతం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించి టిడిపి అధిష్టానం కడప పార్లమెంటు బరిలో ఆయన దింపడంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకుంటున్నారు. అనేక రోజులుగా అనేకమందిపై సర్వేలు చేసి ఆఖరుకు భూపేష్ రెడ్డి అభ్యర్థిత్వంపై టిడిపి అధిష్టానం మొగ్గుచూపింది. యువ నేతకు కడప ఎంపీ బరిలో దిగే అవకాశం కల్పించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కడప ఎంపీగా వైసిపి అభ్యర్థి అవినాష్ రెడ్డి కొనసాగుతున్నారు. బలమైన వైసీపీని ఎదుర్కొనేందుకు యువకుడైన భూపేష్ రెడ్డిని టిడిపి అధిష్టానం ప్రకటించడం శుభ పరిణామం అని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

## బిజెపి టికెట్ టిడిపికి ఇవ్వడం దారుణం

**బిజెపి నాయకులు పనతల సురేష్**



కడప సిటి, మేజర్‌న్యూస్: బిజెపికి పట్టున్న బద్వేల్ నియోజక వర్గ బిజెపి టికెట్ రాత్రికి రాత్రి టిడిపి నుంచి వచ్చిన రోశన్నకు టికెట్ కేటాయించడం దారుణ మని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్ ఆవేదన వ్యక్తంచేశారు శుక్రవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి పార్టీలో గత 20 సంవత్సరాలుగా విద్యార్థి సం ఘాల నాయకునిగా పని చేస్తున్న వారికి టికెట్ ఇవ్వ కుండా రాత్రికి రాత్రే టిడిపి నుండి బిజెపి పార్టీలోకి వచ్చిన రోశన్నకు బద్వేలు అసెంబ్లీ బిజెపి టికెట్ ఇవ్వడం సరైంది కాదని వాపోయారు. బద్వేల్ అసెంబ్లీ స్థానానికి బిజెపి తరఫున పోటీ చేయడానికి బిజెపి కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం తనకు హామీ ఇచ్చిందని కానీ పేరు ప్రకటించే సమయానికి రోశన్న పేరు ఉండడం దీని వెనుక చంద్రబాబు నాయుడు కుట్ర దాగి వుందని ఆరోపించారు. నన్ను తప్పించడం వెనుక చంద్రబాబు హస్త ముందని తెలిపా రు. గతంలో కూడా బిజెపితో టిడిపిపొత్తు కుదిరినప్పుడు బిజెపి తరపున హరినాథ్ రెడ్డి, కడపలో పోటీలో ఉండగా టిడిపి తరపున మరో వ్యక్తిని రెబల్ గా పోటీ చేయించడం జరిగిందన్నారు బద్వేలు స్థానానికి టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బిజెపికి ప్రకటించగా బిజెపిలో ఉండే దళిత నాయకులకు టికెట్ ఇవ్వకుండా టిడిపి నుండి బిజెపిలోకి రోశన్నను పంపి టికెట్ కేటాయించడం చంద్రబాబు టిడిపి కుట్ర బట్టబయలైందన్నారు. దళితులను రాజకీయంగా అనచ్చొక్కేందుకు ఇదొక ఉదాహరణ అని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా పునః పరిశీలించి తనకు టికెట్ కేటాయించి న్యాయం చేయకపోతే పార్టీలోని దళిత నాయకులు, రాష్ట్ర నాయకులు, కేంద్ర నాయకులతో కలిసి ముందుకు పోవడానికి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- దళితులకు సముచిత స్థానం కల్పించింది వైఎస్సార్సీపీనే**

**- అభివృద్ధిపై మాట్లాడే హక్కు టిడిపికి లేదు**



వేంపల్లె, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డిలు హితవు పలికారు. శు క్రవారం స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 27న సిఎం జగన్ ప్రారంభించిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు జనాలు లేరని టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇడుపులపాయ నుంచి మొదలైన ఈ యాత్రకు అడు గడుగునా ప్రజలు పూలు, హారతి, గజమాలతో స్వాగతం పలికారన్నారు. ముఖ్యంగా వేంపల్లెలో యాత్ర వచ్చేసరికి ఇంటలిజెన్స్ నివేదిక ప్రకారం దాదాపు 12 వేల మంది జనాలు వచ్చినట్లు తెలిపారు. అలాగే దళితులను అక్కున చేర్చుకుని.. అనేక పదవులు కల్పించింది వైఎస్సార్సీపీనే అన్నారు. దళితులకు తమ పార్టీ అగ్రస్థానం కల్పించినట్లు చెప్పారు. అయితే

మిగతా 2 లో

# అశుభ్రతకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల

**పాఠశాలకు వెళ్లాలంటే మురికిలో అడుగ పెట్టాల్సిందే**

**పట్టించుకోని అధికారులు**



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మం డల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంకు దగ్గరగా ఉన్న ఉర్దూ హైస్కూల్ మెయిన్ గేట్, స్కూల్ ప్రాంగణంలో అపరిశుభ్రత తాండవిస్తూ గేటు ముందర వైపే దుర్గంధం వెదజల్లుతూ మురికి నీరు ప్రవాహం ఉంది. ఈ పరిస్థితిని చూస్తే ఇది స్కూలా లేక డంపింగ్ యార్డ్ ఏరియానా అంటూ పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రంగా ఉండాల్సిన చోట ఇంత దారుణంగా మురికి నీరు ప్రవహిస్తున్న, పిల్లల ఆరోగ్యాలు దెబ్బ తింటాయన్న ఆలోచన కూడా లేకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో మురికి కాలువ(డ్రైనేజీ)నీరు అక్కడికి చేరుతున్నా కూడా రాజకీయ నాయకులు గాని, అధికారులు గాని పట్టించుకోకపోవడం

మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

దళితులకు అన్యాయం జరిగిందని సిఎం, ఎంపిలు క్షమాపణలు చెప్పాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వేంపల్లె ప్రాంతంలో వివిధ రూపాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని..దీనిపై టిడిపి నాయకులు మాట్లాడే హక్కు లేదన్నారు. కళ్ల ముందే ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ టిడిపి నాయకులకు కనరాకపోవడం దురదృష్టకరమన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొంతమేర వరకు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తడం వాస్తవమేనని, దాన్ని భూతద్దంలో పెట్టి చూపించడం టీడీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. అనంతరం ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ మాట్లాడుతూ బస్సు యాత్రలో తనకు అవమానం జరిగిందని టిడిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైఎస్సార్‌సీపీ దళితులకు అనేక పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. ఎవరైనా ఎస్సీ కులంలో పుడుతారా! అని దళితులను కించపరిచిన వ్యక్తి టిడిపి అధినేత చంద్రబాబే అన్నారు. ముందు చంద్రబాబే దళితులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, సిఎం జగన్ ఇడుపులపాయలో ఎంపి అభ్యర్థులను ప్రకటించే క్రమంలో దళిత ఎంపి నందిగామ సురేష్ ను పక్కన కూర్చోబెట్టి చదివించారన్నారు. అలాంటి తమపార్టీపై బురద చల్లే ప్రయత్నం టిడిపి నాయకులు చేస్తున్నారని ఆమె విమర్శించారు. తను బస్సు యాత్రకు స్వాగతం పలికేందుకు ఎస్సీ కాలనీలో మహిళలతో ఉన్నారన్నారు. అందుకే సిద్ధం బస్సుపై ఎక్కలేక పోయాను అన్నారు. దాన్ని టిడిపి నాయకులు వక్రీకరించి కుట్రలు, కుతంత్రాలు పన్ని దళితులను అవమానించారని చెప్పడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఏపి సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్, మండల ఎస్సీ కన్వీనర్ జయరాములు, మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, ఎంపిటిసిలు మణిగోపాల్ రెడ్డి, కటిక చంద్రశేఖర్, హబిబుల్లా, భారతి, ఖాన్, మిట్టా శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు పురపాలిక కసరత్తు: చైర్మన్ మాచనూరు చంద్ర



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు పురపాలికలోని కొన్ని వార్డుల్లో ముఖ్యంగా సర్వాయపల్లె రోడ్డు తదితర ప్రాంతాల్లో నీటి ఎద్దడి తాండవిస్తోంది. ఒక వైపు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూనే మరో పక్క భూగర్భజలాలు పెంపులో భాగంగా మైదుకూరు యర్రచెరువుకు తెలుగుగంగ అంతర్భాగమైన జలాశయం రెండు నుండి నీటిని నింపే చర్యలకు మైదుకూరు పురపాలిక చైర్మన్ మాచనూరు చంద్ర యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. అందులో భాగంగా తెలుగుగంగ జలాశయం నుండి నీటిని యర్రచెరువుకు అందించే దిశగా చైర్మన్ కాలువ వెంట కలియ దిరుగుతున్నారు. యర్రచెరువుకు నీటిని సరఫరా చేసేందుకు అవరోధమైన పనులను పూర్తి చేస్తున్నారు మైదుకూరులో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని చైర్మన్ మాచనూరు చంద్ర తెలుగుగంగ నీటిని చెరువుకు మళ్లించారు.

## నమ్మిన బంటుగా ఉంటూ...బాధతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా... సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి.



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఏళ్ల తరబడి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి నమ్మిన బంటుగా ఉన్న తాను ఇవాళ బాధతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు కొత్తపల్లి సర్పంచ్ కొని రెడ్డి శివచంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు వైయస్ జగన్ తోమంచి సంబంధాలు ఉన్నప్పటికీ నియోజకవర్గంలో రాచమల్లు అరాచకం,నియంతృత్వ పోకడ నచ్చకనే తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు ఆయన తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతోనే ఏళ్ల తరబడి ప్రొద్దుటూరు పట్టణంలో చలివేంద్రాలు, పది రూపాయల భోజన శాలలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మేజర్ పంచాయతీ అయిన కొత్తపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటూ తనను కించపరిచేలా ప్రవర్తిస్తున్నా డన్నారు. ఎదురు తిరిగినందుకు తనమీద అనేక రకాలుగా దుష్ప్ర చారం చేస్తూ, తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ రాచమల్లుకు కేటాయించడంతో ఆయనకు మద్దతు తెలపడం ఇష్టం లేక తను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారని ఆయన తెలిపారు. తాను రెండు కోట్ల 50 లక్షలు తీసుకొని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు కొందరు వైకాపా నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే తాను డబ్బు తీసుకున్నట్లు వారు నిరూపించగలరా అంటూ ఆయన సవాల్ విసిరారు. శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలో శుక్రవారం తంబాబా వీధి నుండి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి , ఎమ్మెల్యే సుధ ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సుధ, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి లను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వ లేక ప్రతిపక్ష పార్టీలో ఇష్టానుసారంగా మాట్లాడడం తగదన్నారు.. ప్రతిపక్షాలు చెప్పే కల్లిబుల్లి మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు.అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్న కావాలో అబద్ధపు మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టే పచ్చ పార్టీలు కావాలో మీరే ఆలోచించుకోవాలన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని పేదల గడప వద్దకు చేర్చిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకోవాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ,వైస్ ఎంపీపీ సి భాష, రాజశేఖర్ , రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, నరసింహులు, జిల్లా కార్యదర్శి రాజీవ్ భాష, హబీబ్, చపాటి నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు చాపాటి సాయి నారాయణరెడ్డి, రుద్రవరం రాము, వార్డు నెంబర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పోలీసుల కార్డెన్ సర్చ్ సారా ఊట ధ్వంసం

నిమ్మనపల్లె మేజర్‌న్యూస్: నిమ్మనపల్లి మండలంలో పోలీసులు శుక్రవారం ఉదయం కార్డెన్ సర్చ్ చేపట్టి సార ఊట ధ్వంసం చేశారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో ఎస్ఐ లోకేష్ రెడ్డి సిబ్బందితో కలసి కేంద్ర పార మిలటరీ బలగాలతో మండలంలోని పారేసువారి పల్లి, చల్లవారిపల్లి పొలిమేర ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 300లీటర్ల తుమ్మచెక్క, బెల్లంఊట, బట్టీలను పోలీసులు ధ్వంసం చేశారు.



మొదటిపేజీ తరువాయి

## అశుభ్రతకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల

చూస్తుంటే విద్యార్థుల ఆరోగ్య మంటే వీరికి ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుంది. ప్రతిరోజు స్కూల్ కి వెళ్లాలంటే ఈ మురికి నీరుని దాటుకొని వెళ్లాల్సి రావడంతో అక్కడ చదువు తున్న విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూ ముక్కు మూసుకుని స్కూల్ కి వెళ్తున్నారు. నాడు నేడు కార్యక్రమంలో ప్రభుత్వం పాఠశాలలను ఆధునికరి స్తుంటే, ఇక్కడ మాత్రం మురికి నీరు ఏరులై పారుతుంది.ప్రభుత్వం హైస్కూల్స్ ఏరియాలో సౌకర్యాలు కలిపించాల్సిన చోటే అధికారుల నిర్లక్ష్యంతో విద్యా ర్థులు రోగాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికా రులు, మండల నాయకులు విద్యార్థులకి సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు కోరుతున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే

లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్: లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి చర్చి లో ప్రార్థనలు నిర్వహించారు. లోజర్ మిస్పా ఏసు రత్నం మద్ది రేవుల చర్చి చింతగుంట వాళ్ళ పల్లి దప్పేపల్లి తదితర చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో సెల్వరాజ్, ఎర్రవలి యేసు సురేంద్ర, రాజశేఖర్, మోసెస్ దప్పేపల్లి సురేంద్ర ,నాగరాజు, సునీల్ గిరి భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తొండలదిన్నె గ్రామానికి చెందిన నొస్సం బాబుషా(17) అనే యువకుడు శుక్రవారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు టంగుటూరు రహదారిలో నొస్సం సంజీవ కౌలుకు భూమిని తీసుకొని వరి పంటను సాగు చేసుకుంటున్నారని ఆ పొలముకు సాగు నీరు పారించేందుకు ఆయన కుమారుడు బాబుషా అక్కడికి వెళ్లాడన్నారు. సాగునీటిని విడిచే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ మోటార్ కు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ ఘాతానికి అక్కడే కిందపడి మృతి చెందాడు అన్నారు ఈ సంఘటనపై మృతుని తండ్రి సంజీవ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలి

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అద్యక్షతన ములకలచెరువు, కురబల కోట, తంబళ్లపల్లెలో టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీ కొత్తకోట, పెద్దమండ్యం, పెద్దతిప్పసముద్రం మండల కేంద్రలలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం తంబళ్లపల్లెలో జయహో బీసీ సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 29మార్చి 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. అప్పటి నుంచి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని రాష్ట్రంలో మహాశక్తిలా మారిందన్నారు. పేద, బుడుగు, బలహీన వర్గాల్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యాన్ని తెచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పోతుల సాయినాథ్, ప్రచార సమన్వయకర్త మల్లికార్జున నాయుడుతో పాటు అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేట కోడూరు వైసీపీ గెలుపు నల్లేరు మీద నడకే

చిట్వేలి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజంపేటలో గత ఐదు సంవత్సరాల నుండి బత్యాల చెంగల్ రాయుడు తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలకు అండదండగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగింది కార్యకర్తల మనసుల్లో సింగల్ రాయుడుకు టికెట్ ఇస్తే గెలుపు తథ్యం అనే నానుడి ఉండేది ఉత్కాంతతంగా ఎదురుచూసేవారు కానీ ఉమ్మడి కోట అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యమును ఎంపిక చేయడంతో కార్యకర్తలలో తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతున్నది పార్టీ జాతీయ అధ్యక్షులు అపార చాణిక్యుడు అయిన చంద్రబాబు టికెట్ ఎంపికలో చూపించే అశ్రద్ధ వల్ల రాజంపేట అసెంబ్లీ తోపాటు కోడూరు అసెంబ్లీపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది చెంగల రాయుడు కోడూరు నియోజకవర్గంలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగల శక్తి ఉంది దాదాపు 20 వేల పైచిలుకు ఓట్లు ఆయనకు ఉన్నట్టు ప్రజలు చర్చించుకుంటూ ఉంటారు ఎంతో ఉత్కంఠత లేపిన రాజంపేట అసెంబ్లీ టికెటు బత్యాలకు చేజారడంతో కోడూరు రాజంపేట లో వైసీపీ గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలు చర్చించుకుంటున్నారు దానికి తోడు కోడూరు నియోజకవర్గంలో జనసేన కేడర్ పూర్తిగా అభ్యర్థిని వ్యతిరేకిస్తుందేమో తెలియదు గాని పర్యటనకు దూరంగా ఉండడం టిడిపిలో రెండు వర్గాలు ఎవరి దారి వారికి అన్నట్లు ఉండడం కొరముట్ల గెలుపుకు విజయవకాశాల దగ్గర చేసింది తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తకు కూడా న్యాయం జరుగుతుంది అని నానుడి ఉండేది చంద్రబాబు రాజకీయాలు ఎలా ఉంటాయో ప్రజలకు కూడా అర్థం కాని స్థితిలో ఉన్నాయంటే ఆయన ఇంకా కంప్యూటర్ నే నమ్ముతున్నాడు ఏమో అని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలే గాని ఐ వి ఆర్ సర్వే లని చెప్పి బలమైన అభ్యర్థులను దూరంగా ఉంచడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చంగల్ రాయుడు కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు మద్దతుగా నిలిచి ప్రచారం చేస్తాడా లేదా అనే దానిపైనే రెండు నియోజకవర్గాలు విజయవకాశాలు ఆధారపడి ఉంటాయని అలాగే తిరుపతి నియోజకవర్గం పైన కూడా కొద్ది వరకు ప్రభావితం చూపిస్తుందని విశ్లేషకుల అభిప్రాయము అభ్యర్థుల ఎంపిక తమకు కలిసి వస్తుందని కచ్చితంగా వైసీపీ భారీ మెజారిటీతో రాజంపేట కోడూరులో విజయం సాధించడం సత్యమని వైసిపి పార్టీ శ్రేణులు తెలియ జేయడం జరిగింది

## 67 మద్యం బాటిల్ లక్ష రూపాయల నగదు స్వాధీనం: ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల సిఐ .చిరంజీవి ఉత్తర్వుల మేరకు పోరుమామిళ్ల, ఎస్.ఐ. వి. మల్లికార్జున రెడ్డి మరియు సిబ్బందితో కలిసి శుక్రవారం పోరుమామిళ్ల పట్టణంలోని మల్లకత్తువ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తూ ఉండగా అక్రమంగా మద్యం రవాణా చేస్తూ ఉన్న ఉంటా నరసింహులు వద్ద 15 బీరు బాటిల్స్ ను, అలాగే దారం రామకృష్ణ వద్ద 52 మద్యం బాటిల్ లు, మొత్తం 67 మద్యం సీసాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అదేవిధంగా రాయచోటి కి చెందిన ఆరం రామకృష్ణ వద్ద బిల్లులు లేకుండా తీసుకొని వెళ్తూ ఉన్న 1,01,100/- రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేటలో భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

## -చంద్రబాబుపై ఆగ్రహం-బత్యాలకు టికెట్ ఇవ్వాలంటూ నిరసన -పలువురి రాజీనామా

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం అభ్యర్థిత్వం వ్యతిరేకిస్తూ తెలుగు తమ్ముళ్లు బగ్గుమన్నారు. బత్యాల చంగల్ రాయుడు ను రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను చిత్తూరు,రాయచోటి వాసులకే కేటాయించారనీ, బత్యాల అభ్యర్థి కాకపోతే రాజంపేటలో టిడిపి ఓటమి తథ్యం అని హెచ్చరించారు. జిల్లా కేంద్రం విషయంలో రాజంపేట వాసులు ఆగ్రహంతో రగిలిపోతున్న తరుణంలో చంద్రబాబు ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకోలేదని, బత్యాలకి రాజంపేట అసెంబ్లీ టికెట్ ఇస్తే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజంపేటను జిల్లా గా చేస్తారనే ఆశతో ప్రజలు ఉన్నారని, అయితే ఈ సమయంలో చంద్రబాబు నాయుడు ఆ నమ్మకాన్ని వమ్ముచేసి పొత్తులో భాగంగా ముందుగానే రాజంపేట పార్లమెంట్ టికెట్ ను మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి బిజెపి తరఫున టికెట్టును కేటాయించారని, ఇప్పుడు ఉన్న ఒక్క అసెంబ్లీ టికెట్టు ను కూడా బత్యాలకు కాకుండా రాయచోటి వాసి సుబ్రహ్మణ్యం కు కేటాయించడం పట్ల టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు పార్టీకి పెద్దదిక్కుగా రాజంపేటలో అన్ని సమస్యలను అధిగమించిన భత్యాలకు కాకుండా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, ఈ నిర్ణయం పై పునర్ ఆలోచన చేయకుంటే పెద్ద ఎత్తున పార్టీకి రాజీనామాలు



చేస్తామని, నియోజవర్గానికి సంబంధం లేని వ్యక్తులకు పని చేయవలసిన అవసరం లేదని కార్యకర్తలు తెలియజేశారు. పలుచోట్ల తమ నిరసనలు ప్రదర్శించి వెంటనే నిర్ణయాన్ని మార్చుకోవాలని వారి డిమాండ్ చేశారు. మొత్తానికి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విషయంలో టిడిపి శ్రేణులు ఆగ్రహంతో ఉన్నాయి.

# పాపం నుంచి విముక్తి చేసిన పవిత్ర దినం

## పురవీధుల్లో సాగిన సిలువ యాగం వేషధారణ



రాజుపాళెం, మేజర్‌న్యూస్:ఏసుక్రీస్తు శిలువ వేయబడి ప్రజల పాపము నుంచి విముక్తి చేసిన పవిత్ర దినంగా క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఏసుప్రభు స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. టంగుటూరు గ్రామంలో సిలువ యాగం వేషధారణతో పురవీధుల్లో తిరిగారు. ఏసుప్రభు శిలువను మోస్తున్నట్లు రాజులు రక్షకబటులు వెంట నడుస్తున్నట్లుగా వేషధారణ ఆకట్టుకున్నాయి. శిలువపై ఏసుక్రీస్తు చెప్పిన ఏడు ప్రవచనాలను వివరించారు

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి:ఎస్పీ

సుండుపల్లె, మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ఎస్పీ బి.క్రిష్ణారావు సుండుపల్లి, రాయవరం, తిమ్మసముద్రం గ్రామాల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును విని యోగించుకొనుటకు నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ .క్రిష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, రాయచోటి రూరల్ తులసిరామ్, సుండుపల్లి ఎస్ కే యమ్ హుస్సేన్ పోలీస్ సిబ్బంది పోల్గొన్నారు



# గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలో గుడ్ ఫ్రైడే అని పురస్కరించుకుని చర్చిల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బురకాయలకోట వద్దగల సెంట్రల్ స్కూల్ చర్చి, ములకలచెరువు మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల విశ్వవాణి చర్చి, తదితర చర్చలలో పాస్టర్లు బైబిల్లోని సందేశాలను చదివి వినిపించారు. చర్చలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నాగేంద్రుడు శ్రీనివాసులు నాగరాజు, రవికుమార్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుజాతి అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం

**టిడిపి మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళాచంద్ర**



పెనగలూరు, మేజర్ న్యూస్ : తెలుగు జాతి అభ్యున్నత కొరకు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ అందించాలనే ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆరోజు తెలుగుదేశం పార్టీ నే స్థాపించారని రైల్వే కోడూరు నియోజవర్గ అభ్యర్థి యనమల భాస్కరరావు,పెనగలూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొత్తపల్లి కళాచంద్ర లు తెలిపారు. ఈరోజు పెనగలూరు మండల టిడిపి కార్యాలయంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జెండాను ఎగురవేసి ప్రత్యేక కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొత్తపల్లి కళా చంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఎన్నో రకాల పార్టీలు వచ్చి పోయాయని తెలుగుదేశం పార్టీ మాత్రం 42 సంవత్సరాలుగా మూడు పువ్వులు వారు కాయలుగా విరాజులుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏదైనా న్యాయం జరిగిందంటే అది తెలుగుదేశం పార్టీ హాయంలోనే జరిగిందని చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని వైసిపి పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా యువ నాయకురాలు నాగ తోటి ప్రియాంక,యువ నాయకుడు సాయికుమార్ రెడ్డి, బందెల నవీన్, లింగం నరేష్ , నవీన్ లింగం బాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: టిడిపి తోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయుడు యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా పార్టీ జెండాను ఎగరవేశారు. అంతేకాకుండా భారీ కేకును కట్ చేసి కార్యకర్తలు,, నాయకులు అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రైల్వే కోడూరు, బిజెపి, టిడిపి, జనసేన బల పరిచిన అభ్యర్థి గెలుపు అత్యంత సులభంగా ఉంటుందన్నారు. వైసిపి కంగు తినే విధంగా ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేస్తారన్నారు. రైల్వే కోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో బాగా కష్టపడి అభ్యర్థి విజయం కోసం పాటుపడుతున్నారు. కార్యకర్తలకు అండగా నిలిచి వారిలో ఉత్సాహం నింపుతున్నామని తెలిపారు. ఎక్కడా లేని విధంగా మెజార్టీ కోడూరు అభ్యర్థికి వస్తుందన్నారు. వైసీపీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అలాగే రైల్వేకోడూరు టిడిపి సీనియర్ నేత కస్తూరి విశ్వనాథ నాయుడు సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము శివ ఆధ్వర్యంలో జెండా ను ఆవిష్కరించారు. ఈ రెండు కార్యక్రమాలలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ సీనియర్ నాయకులు బాబాసాహెబ్, వాసుదేవ రెడ్డి, కట్ట బాలాజీ, మలిశెట్టి మురళీధర్ గౌడ్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముప్పాల రాజశేఖర్ రాజు, చిగురుపాటి ధనంజయ నాయుడు, దుద్యాల జయచంద్ర, దుద్యాల అనిత దీప్తి, కట్ట గుండయ్య నాయుడు, యువ నాయకులు ఎలిసెట్టి శంకర్, కొప్పురపు అరవింద్, ఉంగరాల సాయి, నాగినేని వెంకటరమణ, తిమ్మిశెట్టిపల్లి మనీ, జిఎం వెంకటేశ్వరరాజు, దళిత నాయకులు తేనేపల్లి చిన్న, మహిళా నాయకురాలు ఇందిరమ్మ, నగిరిపాటి రేవతి, పరిమ్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## అమీర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టీ రామారావు చిరస్మరణీయు డని టిడిపి కడప నియోజకవర్గం ఇన్చార్జి విఎస్ అమీర్ బాబు అన్నారు ఆయన ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక రమహమతీ ఫంక్షన్ హాలులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక న్యాయం చేకూరి, ప్రజలలో చైతన్యం వచ్చిందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేశ్‌ల నాయక త్వంలో పార్టీ బలోపేతం అవుతోందని అన్నారు. ఇరువురి నాయకత్వంలో రానున్న ఎన్నికలలో టీడీపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమం లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఆలంఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి, ఓబుల్ రెడ్డి, స్వర్ణ లత,రామ లక్ష్మమ్మ, ఇమ్రాన్,నాసర్ అలీ, గౌస్‌పీర్, శివశంకర్ రెడ్డి, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**



రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్‌బీ : రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్ ఏ ఎల్ సి చర్చి నందు శుక్రవారం చర్చి పాస్టర్ విక్టర్ ప్రసాద్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ కుమారుడు కరుణామయుడు ఏసుక్రీస్తు మానవాళిని పాపాల నుంచి విముక్తి చేయడానికి సిలువ వేయబడ్డాడని త్యాగానికి ప్రత్యేక ఏసుక్రీస్తు అని తెలిపారు. చర్చిలో క్రైస్తవులు యేసు గీతాలను ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు అనుసరించిన శాంతి మార్గం ప్రపంచ శాంతి కోసం ప్రభువు మానవాళికి అందించిన సందేశం గురించి వివరించారు. యేసు మంచితనాన్ని త్యాగనిరతిని చాటి చెప్పేందుకు ఈరోజు గుడ్ ఫ్రైడే గా పిలవడం జరుగుతుందని వివరించారు. శ్రమ మరణం అనేక అంశాలపై భక్తులకు వివరించారు. ముఖ్యంగా క్రైస్తవ భక్తులు కు ఉపవాసాల దీక్షల గురించి వివరించారు. మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. పెరుగు మజ్జిగ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, కొరముట్ల శేఖర్, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, సిద్దయ్య, అంజి, సంతోష్, పాలెం భాను, సాల్మన్, ప్రకాష్, రత్నం, భాస్కర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరానికి నిదర్శనం టిడిపి పార్టీ



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : తెలుగుజాతి ఆత్మగౌరవానికి నిదర్శనంగా టిడిపి పార్టీ ఎల్లప్పుడు నిలుస్తుందనీ పుల్లంపేట మండల టిడిపి నాయకులు తెలియజేశారు. శుక్రవారం 42వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరిం చుకొని స్థానిక బైపాస్ రోడ్డు నందు టిడిపి జెండా ఎగరవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మ గౌరవం నిలబెట్టేందుకు టిడిపి పార్టీని స్థాపించి, ఢిల్లీ స్థాయిలో తెలుగువారి సత్తా చాటారని, ప్రస్తుతం టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మరోసారి తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకు రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతున్నామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసేవారికి వైస్సార్సీపీలోనే గుర్తింపు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని వైస్సార్సీపీ నాయకులు పల్లెకొండు సంపత్ చైతల్యలు అన్నారు. వారి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నగర అధ్యక్షులుగా నియమింపబడిన నారపరెడ్డి సుబ్బారెడ్డిని నగర మహిళా అధ్యక్షులుగా నియమింపబడిన తెలుగు పులి వెంకటసుబ్బమ్మను ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కోలా కొండయ్యలకు శాలువా కప్పి జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిని కలుపుకొని పోయే తత్త్వం కలిగిన మంచి వ్యక్తిత్వం కష్టపడే తత్త్వం గలవారు సుబ్బారెడ్డి, వెంకటసుబ్బమ్మ, కొండయ్యలు వారి కష్టానికి తగిన పార్టీ పదవులు ఇచ్చిన జగన్ మోహన్‌రెడ్డికి, అవినాష్ రెడ్డికి, సురేష్‌బాబుకు, అంజాద్ బాషాకు, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్ర నాథ్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య, యస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ వినోద్, సేవదల్ జిల్లా అధ్యక్షులు సమరనాద్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జాషువా, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయి దత్త, కో ఆప్షన్ మెంబెర్ జహీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

**దళితులకు సముచిత స్థానం కల్పించింది వైఎస్సార్‌సీపీనే**

**అభివృద్ధిపై మాట్లాడే హక్కు టిడిపికి లేదు**



వేంపల్లె మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డిలు హితవు పలికారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 27న సిఎం జగన్ ప్రారంభించిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు జనాలు లేరని టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇడుపులపాయ నుంచి మొదలైన ఈ యాత్రకు అడుగడుగునా ప్రజలు పూలు, హారతి, గజమాలతో స్వాగతం పలికారన్నారు. ముఖ్యంగా వేంపల్లెలో యాత్ర వచ్చేసరికి ఇంటలిజెన్స్ నివేదిక ప్రకారం దాదాపు 12 వేల మంది జనాలు వచ్చినట్లు తెలిపారు. అలాగే దళితులను అక్కున చేర్చుకుని.. అనేక పదవులు కల్పించింది వైఎస్సార్‌సీపీనే అన్నారు. దళితులకు తమ పార్టీ అగ్రస్థానం కల్పించినట్లు చెప్పారు. అయితే దళితులకు అన్యాయం జరిగిందని సిఎం, ఎంపిలు క్షమాపణలు చెప్పాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వేంపల్లె ప్రాంతంలో వివిధ రూపాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని..దీనిపై టిడిపి నాయకులు మాట్లాడే హక్కు లేదన్నారు. కళ్ల ముందే ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ టిడిపి నాయకులకు కనరాకపోవడం దురదృష్టకరమన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొంతమేర వరకు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తడం వాస్తవమేనని, దాన్ని భూతద్దంలో పెట్టి చూపించడం టీడీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. అనంతరం ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ మాట్లాడుతూ బస్సు యాత్రలో తనకు అవమానం జరిగిందని టిడిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైఎస్సార్‌సీపీ దళితులకు అనేక పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. ఎవరైనా ఎస్సీ కులంలో పుడుతారా! అని దళితులను కించపరిచిన వ్యక్తి టిడిపి అధినేత చంద్రబాబే అన్నారు. ముందు చంద్రబాబే దళితులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, సిఎం జగన్ ఇడుపులపాయలో ఎంపి అభ్యర్థులను ప్రకటించే క్రమంలో దళిత ఎంపి నందిగామ సురేష్ ను పక్కన కూర్చోబెట్టి చదివించారన్నారు. అలాంటి తమపార్టీపై బురద చల్లే ప్రయత్నం టిడిపి నాయకులు చేస్తున్నారని ఆమె విమర్శించారు. తను బస్సు యాత్రకు స్వాగతం పలికేందుకు ఎస్సీ కాలనీలో మహిళలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ హౌస్ కమిటీ డ్కెరెక్టర్ మునీర్, ఏపి సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్, మండల ఎస్సీ కన్వీనర్ జయరాములు, మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, ఎంపిటిసిలు మణిగోపాల్ రెడ్డి, కటిక చంద్రశేఖర్, హబిబుల్లా, భారతి, ఖాన్, మిట్టా శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2వ మదనపల్లెలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బహిరంగ సభ - సభ స్థలాన్ని పరిశీలించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏప్రిల్ 2వ తేదీన మదనపల్లికి సియం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం నినాదంతో జరగుతున్న వైయస్సార్సీపీ బస్సు యాత్రలో భాగంగా జరగనున్న బహిరంగ సభ మైదానం మరియు పార్కింగ్ స్థలాన్ని క్షేత్రస్థాయిలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురామ్, మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ,మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి,ఏపీ ఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం తదితరులు డీఎస్పీ ప్రసాద్ రెడ్డిలతో కలసి పరిశీలించారు. మేమంతా సిద్ధం బహిరంగ సభ ప్రాంగణం కోసం పట్టణంలోని టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్ మైదానాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్థానిక పుంగనూరు రోడ్డు నందు గల ఎంపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డిఏ పార్టీలతో కలసియూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెడతామని కేంద్రంలోని బీజేపీ చెబుతోందన్నారు. పొరపాటున టిడిపికి ఓటు వేస్తే మైనార్టీలకు వ్యతిరేకంగా వచ్చే అన్ని బిల్లులకు ఓటు వేసినట్లేనన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల కోసం చేస్తున్న కుయుక్తులను మైనారిటీలు నమ్మవద్దని హితవు పలికారు.మదనపల్లె అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేశామని పేర్కొన్నారు.ఇప్పటికే మెడికల్ కళాశాల నిర్మాణం మొదలైందని, ప్రభుత్వ బీటి డిగ్రీ కళాశాలను బీటి యునివర్సిటీగా మార్చడం జరిగిందని వెల్లడించారు.అంతేకాకుండా కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు ఇచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే నన్నారు.అంతేకాకుండా హంద్రీ-నీవా కాలువ వెడల్పు చేసి నీటిసామర్థ్యాన్ని పెంచడం ద్వారా సాగు,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని



చెప్పారు.గాలేరు - నగిరి అను సంధానం చేసే పనులు అన్ని వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇవి పూర్తయితే సాగు,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అంతేకాకుండా జాతీయ రహదారులు విస్తరణతో పాటు గ్రామీణ రోడ్లు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మదన పల్లి నియోజకవర్గంతో పాటు తంబళ్లపల్లి, పుంగనూరు నియోజకవర్గం రోడ్లు గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి, వైస్ చైర్మన్లు జింకా చలపతి,నూర్ అజాం, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,ముబషీర్ అహ్మద్,జే సిఎస్ ఇంచార్జులు అనంత మునిశేఖర్, బావాజాన్, కౌన్సిలర్లు బి.ఏ.ఖాజా,పాల్ చంద్రశేఖర్, రామిశెట్టి శివయ్య ఎస్.వి.రమణ, ఎం.వి.రమణ, ప్రసాద్ బాబు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు - జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె మేజర్ న్యూస్:పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతిక అని జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ఎమ్ఎస్ వీధిలో వైకాపా యువనేత మదార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయనతో పాటు శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి కుమారుడు సింగారెడ్డి తుషార్ నాగిరెడ్డి, ఏపి సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్, ఏపి హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగారెడ్డి తుషార్ నాగిరెడ్డి ఉపవాసం పాటించి మత సామరస్యాన్ని చాటుకున్నారు. అత్యంత దైవభీతి, భక్తీతో కొనసాగే రంజాన్ మాసం ఉపవాసం ఉండడం పట్ల పలువురు ముస్లిం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేత ఆది కసిరెడ్డి, సమీర్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు త్యాగమే గుడ్ ఫ్రైడే



బద్వేల్ అర్బన్, మేజర్‌న్యూస్. సిలువ పై యేసు క్రీస్తు చేసిన త్యాగమే గుడ్ ఫ్రైడే. సర్వ మానవాళి పాప పరిహారార్థమై కలువరి సిలువపై ఏసుక్రీస్తు ప్రభువు చేసిన త్యాగమే శుభ శుక్రవారం అని స్థానిక బద్వేల్ పట్టణ సెయింట్ పాల్స్ సి ఎస్ ఐ చర్చ్ డీనరీ చైర్మన్ రెవరెండ్ ఆనంద్ కుమార్ ప్రెస్ బిటర్ రెవరెండ్ జీవన్ బాబులు ఉపదేశించారు.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతు



రాజుపాళెంమేజర్ న్యూస్: వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకునేందుకు సమస్యాత్మక గ్రామాల్లో శుక్రవారం రాజుపాళెం ఎస్ ఐ పి. తులసి నాగప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర సాయిధ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు మండలంలోని పగిడాల, పర్లపాడు,అర్కటవేముల,చిన్న శెట్టి పల్లె గ్రామాల్లో పర్యటించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని ఎస్ ఐ ప్రజలకు సూచించారు ఏవైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అన్ని పార్టీల నాయకులు ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలన్నారు ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ కవాతును నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సుబ్బారెడ్డి,సిద్దయ్య కేంద్ర సాయిధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు

# బద్వేల్ టిడిపి కార్యకర్తలతో రితీష్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం



అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కడప పార్లమెంటు పరిధిలోని బద్వేల్ నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పొత్తులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం బిజెపికి కేటాయించడం జరిగింది ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జ రోషన్నను ఇప్పటికే బీజేపీ ప్రకటించింది నాటినుండి టిడిపి శ్రేణుల్లో ఒకింత తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు, బద్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ఏడు మండలాల్లోని నాయకులు టిడిపి కార్యకర్తలు ఈసారి ఎలాగైనా త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని అత్యధిక మెజార్టీతో అభ్యర్థి ని గెలిగెలిపించాలని ఆశతో ఎదురుచూశారు అదేవిధంగా నిరంతరం కష్టపడి పార్టీ కోసం పని చేశారు అదే తరుణంలో బద్వేల్ యువ నాయకుడు రితీష్ రెడ్డి 'పల్లెపల్లెకు రితిష్ అన్న 'పేరుతో బద్వేల్ లో ఉన్నటువంటి ఏడు మండలాల్లో ప్రతి గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు వారి కష్టాలను తెలుసుకునీ వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ఇబ్బందులను, వారికున్న స్థానిక సమస్యలును తెలుసుకొని వారికి పూర్తిగా భరోసానిస్తూ మీకు అండగా నేనుంటాను అని చెబుతూ రాష్ట్రంలో ఇప్పుడున్న సైకో ప్రభుత్వాని ఇంటికి పంపించాలని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును కాపాడగలిగే ఒకే ఒక్కనాయకుడు చంద్రబాబు అని ప్రజలతో టిడిపి కార్యకర్తలతో నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు కాని ఇప్పుడు బద్వేల్ అభ్యర్థి బిజెపి అనేసరికి కార్యకర్తల్లో అయోమయం నెలకొంది అసంతృప్తినీ వ్యక్తం చేస్తున్నారు టిడిపి కార్యకర్తలకు ఉన్నటువంటి ఆందోళన గందరగోళాన్ని తొలగించేందుకు 30 తేదీన శనివారం నియోజకవర్గ కేంద్రంగా బద్వేల్ లో ఆర్ఆర్ కన్వెన్షన్ సెంటర్ చెన్నంపల్లి లో సాయంత్రం 4 గంటలకు కార్యకర్తలకు ఉన్న సందేహాలను తీర్చడానికి యువ నాయకుడు రితేష్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నారు ఈ సమావేశానికి బద్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ఏడు మండలాల నాయకులు, టిడిపి కార్యకర్తలు బిజెపి ,జనసేన కార్యకర్తలు ,నాయకులు అందరూ తరలి రావాలని త్వరలో జరగనున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను ఈ ఆత్మీయ సమ్మేళనం లో చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాల నుండి సమాచారం ఈ ఆత్మీయ సమ్మేళనంతో బద్వేల్ నియోజకవర్గం లో జరగనున్న ఎన్నికల్లో చాలా మార్పులు వస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# వైకాపా వీడి తెదేపాలో చేరిక



ఖాజీపేట, మేజర్‌న్యూస్:ఖాజీపేట మండలం బి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్తూరు శ్రీనివాసులు రెడ్డి, అశోక్ రెడ్డి, ముత్తూరు వెంకటరెడ్డి, చిరంజీవిరెడ్డి,మనికంటారెడ్డి తదితర వారి అనుచర వర్గం సుమారు 70 కుటుంబాల వారు మైదుకూరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు.. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నా గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం. నా గెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడు మర్చిపోను అని మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.. అనంతరం గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి రెండుసార్లు ఓడిపోయానని ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ముత్తూరు రఘు రామిరెడ్డి,తవ్వా సుదర్శన్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, జనసేన ఇన్ ఛార్జ్ మల్హోత్రా,బిజెపి సుబ్బరాయుడు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, వెంకటరామిరెడ్డి. ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఐ టి డి పి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, గంగవరం కిషోర్ కుమార్ రెడ్డి,ఏటూరు చంద్ర ఓబుల్ రెడ్డి, జండాల మహబూబ్ భాష, నంద్యాల సుబ్బయ్య, గోవిందు సుబ్బయ్య, హరినాథ్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు..

# బ్రహ్మంగారి సన్నిధిలో తెలంగాణ కోర్టు న్యాయమూర్తి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అసిదాబాద్ జిల్లా సేషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎంవి రమేష్ దంపతులు దర్శించుకున్నారు వీరికి మఠం మేనేజర్ ఈశ్వర చారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూర్వపు మఠాధిపతి పెద్ద కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి ఆయన తమ్ముడు దత్తాత్రేయ స్వామి వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువతో సత్కరించారు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఫోటోను బహుకరించారు. పూర్వపు మేనేజర్ పెంచలయ్య కుమారుడు పి పి న్ ప్రసాద్. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు కృష్ణమూర్తి ఆవోప కార్యదర్శి పత్తి సురేష్. తదితరులు ఉన్నారు.

# 30 రోజులుగా సైకిల్ యాత్ర చేస్తూ మైదుకూరుకిచేరుకున్న చింతలపూడి నితిన్



మైదుకూరు మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా కావలి చింతలపూడి నితిన్ యోగివేమన విశ్వవిద్యాలయంలో బిటిచ్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న యువకుడు నెల్లూరు జిల్లా కావలి నగరం నుండి 30 రోజులుగా సైకిల్ యాత్ర చేస్తూ సామాజిక కార్యక్రమాలలో ఆసక్తి ఉన్న యువతను పరిచయం చేసుకుంటూ వారికి దైనందిన జీవితంలో యోగ & భగవద్గీత పఠనం ఒక భాగంగా చేసుకోమని సూచిస్తూ, వీరిలో వ్యాపారం మీద ఆసక్తి ఉన్నవారికి భవిష్యత్తులో ప్రభుత్వ సబ్సిడీలు & స్కీంల అవగాహన కల్పిస్తూ 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుని నేడు మైదుకూరు చేరుకున్నారు, మైదుకూరు మీదుగా ప్రొద్దుటూరు ప్రయాణం అయ్యారు. ఆసక్తి ఉన్న యువత 9515331151కి వాట్సప్ చేస్తే వారితో మాట్లాడడానికి, వారితో సామాజిక కార్యక్రమాల నిర్వహణ చేయడానికి యోజన చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ కార్యాలయం మలిపెద్దు హరనాథ్ రిసివ్ చేసుకొని ప్రొద్దుటూరుకు వీడ్కోలు పలకడం జరిగింది.

# సర్వమానవాళి రక్షణ కోసమే క్రీస్తు ప్రాణ త్యాగం

## గుడ్ ఫ్రైడే సందర్భంగా పానకం పంపిణీ



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: రక్షణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా మసాపేట లో పానకం పంపిణి చేశారు. ఈ సందర్భంగా రక్షణ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ మాట్లాడుతూ సర్వమానవలి రక్షణ కోసం. లోకంలోని పాపులను పరిశుద్ధులుగా చేసేందుకు ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో ప్రాణ త్యాగం చేశారని లోక రక్షకుడైన యేసుక్రీస్తు అజ్ఞలను అనుసరించి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు తమ సంస్థ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలనుండి ప్రతి గుడ్ ఫ్రైడే కి పానకం పంపిణి చేస్తున్నా మని తెలిపారు ఈ కార్యక్రమం లో రక్షణ గౌరవ అధ్యక్షులు సుహాసి ని,ప్రధాన కార్యదర్శి చైతల్య, భాస్కర్, కారుణ్య, రత్న రేవంత్, జస్వంత్, ఫ్రూటీ, ముత్తు, సామాన్విత తదితరులు పాల్గొన్నారు

# రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించండి

## ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు




కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్ : దేశావ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్నాద బీజేపీని ఓడించాలని రెవల్యూ షనారి సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జూపల్లి జానకిరాములు ప్రజలను కోరారు. నగరంలోని ఆర్ ఎస్‌పి రాయలసీమ జోన్ కార్యాలయంలో ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది ఇందులో ముఖ్య అతిథిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు హాజరుయ్యారు. ముందుగా ఆర్ఎస్‌పి పార్టీలో చేరిన గ్రేటర్ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులకు కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు అరాచకాలు ఎక్కువ అయ్యాయని, వాటిని ఎదుర్కోవాలంటే వామపక్ష పార్టీలు ఐక్య ఉద్యమాలు చేయాలనీ అన్నారు. ఎలకట్రోల్ బాండ్లతో కోట్లు రూపాయలు సొమ్ముచేసు కున్న బీజేపీని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అలాగే పౌరసత్వ చట్టాన్ని, ఎన్ ఆర్ సి లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ లాంటి మతోన్మాదుల కు బుద్ధి రావాలంటే రానున్న ఎన్నికల్లో బీజేపీని గద్దెదించి ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆర్ఎస్‌పి పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి అసెంబ్లీ అభ్యర్థి గోసలా రవికాంత్, ఆడకశిర, పెనుగొండ, పాణ్యం అసెంబ్లీ అభ్యర్థులుగా గంగప్ప, వెంకటేష్, అయ్యన్న, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసులును ప్రకటించారు. సమావేశంలో ఆర్ఎస్‌పి నాయకులు కృష్ణవేణి, తిమ్మక్క నరసింహ రావు, భాస్కర్, నరేంద్ర, నంద కిషోర్లు ఉన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం



సిద్ధవటం మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట సమీపాన రామాలయం గుడి వద్ద శుక్రవారం ఉదయం ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఇంత పెద్ద ఎత్తున పాల్గొనడం ఆయనకు ఘనమైన నివాళి అర్పించారని అన్నారు. వైయస్సార్ పార్టీ విడిపోయిన మామిడి తోటలో కాయలు కోసుకున్నట్లు ముఖ్యమంత్రి సభలో జనాలకు విసుగుచ్చి పోతూ ఉంటే సాక్షాత్తు వైసీపీ ప్రజా ప్రతినిధులు భోజనాలు ఉన్నాయి తినిపోండి అనడం వైసిపి పని అయిపోయిందని, మీ చిన్నాన్న కూతురు సునీత అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని దొంగ దొంగే అన్నట్లుగా ముఖ్యమంత్రి వ్యవహారం ఉందని, గత నాలుగు సంవత్సరాలుగా మీ సొంత చిన్నాయన వైయస్ వివేకానంద రెడ్డి చంపిన దోషులను శిక్షించలేక సొంత చెల్లెలిపై దండయాత్ర చేయడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూ ఉన్నారని అన్నారు .అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ వైపు ప్రజలు ఉన్నారని రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆయన అన్నారు. ప్రతి పేదవాని హృదయంలో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా మిగిలిపోయారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రయ్య, బీసీ సెల్ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు చెంచయ్య నాయుడు, నిత్య పూజ స్వామి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, బీసీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్, పార్ల శ్రీనివాస్ నాయుడు, తదితర మండల కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25,26న మిట్స్ కళాశాలలో అశ్వ-2024

## గోడపత్రికల ఆవిష్కరించిన వైస్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శుక్రవారం అశ్వ-2024 జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ పోస్టర్లను ఆవిష్కరించారు.ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఈ ఫెస్ట్ లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్, కల్చరల్ మరియు స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తామని,ఈ సంవత్సరం ఏప్రిల్ 25, 26వ తేదీలలో రెండు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహిస్తామని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు.ఇందులో జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్,డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని, వివరాలు కళాశాల వెబ్ సైట్ www.mits.ac.inలో పొందుపరిచామని ఆయన అన్నారు.ఈ వెబ్‌సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు, పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని,సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని, ఈ సంవత్సరము కూడా సినీ తారలు పాల్గొంటారని ఆయన అన్నారు. కళాశాల అశ్వ -2024 కన్వీనర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కమాల్ బాషా అశ్వ- 2024 వెబ్ సైట్ ను ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని దానాలకెల్లా రక్తదానం గొప్పది

## దాదాపు 120 మంది యువకులు రక్తదానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: నేటి సమాజంలో అన్ని దానాలకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్. కుమార్ రెడ్డి, వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎర్ఎమ్ఎస్ వీధిలో ఖూన్ కా రిస్తా, బోగా పార్వతమ్మ ఛారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ సంస్థల సభ్యులు మదార్, సమీర్, నాయబ్ ల సహకారంతో దాదాపు 120 మంది యువకులు ముందుకువచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని.. ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యానికి మంచిదన్నారు. ఆరు నెలలకొసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపి సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్ వలి, హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, మానవత ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, షాదిఖాన కమిటీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శిలువయాగం



పులివెందుల టౌన్, మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని రోమన్ క్యాథలిక్ చర్చి ఫాస్టర్ ఎన్. ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం శిలువయాగం నిర్వహించారు. పట్టణంలో యేసుక్రీస్తు శిలువను మోసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలతో, భక్తిగీతాలతో శిలువయాగం చేపట్టారు. పట్టణంలోని ముద్దనూరురోడ్డు, కచేరిరోడ్డు, పాత గంగిరెడ్డి ఆసుపత్రిరోడ్డు, పూలంగళ్ల సర్కిల్ మీదుగా శిలువయాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యేసుక్రీస్తు గురించి వివరిస్తూ శిలువయాగం ముందుకు సాగింది. అనంతరం మధ్యాహ్నం ఆర్సీఎం చర్చి ప్రాంగణంలో మార్కెట్ యార్డు చైర్మెన్ చిన్నప్ప తన తండ్రి ఓబన్న జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కాన్వెంట్ సిస్టర్స్ , స్టేట్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, రాజారెడ్డి, చంద్రమౌళి, మౌళి, డేని, వెంకట్ నాథ్ రెడ్డి, శీను, రఫీ, పవన్, బాబు, చర్చి సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు ప్రవేశాలు ప్రారంభం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వారి సహ కారంతో, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల లో 10 వ తరగతి పరీక్షలు రాసి ఉన్నత చదువుల కొరకు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు పాలీసెట్, ఏపి ఆర్ జేసీ ప్రవేశాలకు గత 14 సంవత్సరాలు గా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులకు శుక్రవారం నుండి ప్రవేశాలు ప్రారంభం అయినట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలి పారు. ఉచిత శిక్షణ తరగతులకు విచ్చేసిన విద్యార్థుల ప్రవేశాలను మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు పోటీ పడాలి అనుకునే గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థులకు ఈ ఉచిత శిక్షణ ఎంతో ప్రయోజనం అని, కావున ఆసక్తి గల గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఎస్ వి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, శ్రీదేవి, సురేష్ రెడ్డి మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నిష్కలంక మాత దేవాలయంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



సిద్దవటం, మేజర్‌న్యూస్:సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచా యతీ, కడప చెన్నై రహదారి ప్రక్కన ఉన్న నిష్కలంక మాత దేవాలయంలో శు క్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు, మహిళలు పెద్ద ఎత్తున ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరిన్, లారెన్స్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గాన్ని ధ్యానం చేసుకుంటూ, ఆనాడు ప్రభువు యేసుక్రీస్తు లోక రక్షణ కోసం సిలువ మోసి తన ప్రాణాన్ని త్యాగం చేశాడో, దానిని స్మరించుకొని మేము కూడా దానిలో భాగస్వాములై ఒకే కుటుంబం లాగా ఆయన అడుగుజాడల్లో నడచి ఆయన బాధలను మేము కూడా అనుభవించే విధంగా, మా పాపాలన్నీ తొలగిపోవాలని ప్రత్యేక ప్రార్థన చేశామని ఫాదర్ రెవరిన్ లారెన్స్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుడు సుబ్బారావు కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించాలి



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : కొద్ది రోజుల కిందట ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో నివాసం ఉంటున్న పాల. సుబ్బారావు కుటుంబము అప్పుల బాధలు తట్టుకోలేక మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకోవడం జరి గింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర చేనేత వృత్తుల కన్వీనర్ భాస్కరయ్య మృతుని ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చేసే వృత్తిపరంగా ఎల్లప్పుడూ తోడుగా ఉంటామన్నారు. అదేవిధంగా సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన వివరాలను సేకరించి కారకులను తెలుసుకొని కఠినంగా శిక్షించాలన్నారు. ఆ కుటుంబానికి ఆసరాగా ప్రభుత్వం తక్షణమే ఒక కోటి రూపాయలు పరిహారం చెల్లించాలన్నారు. అలాగే మృతుడు సుబ్బారావు పెద్ద కుమార్తె పాల. లక్ష్మీ ప్రసన్నకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా తకరార్లలో ఉన్న 3. 10ఎకరాల సెంట్లు ఆ కుటుంబానికి చెందిన విధంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కరుణాకర్ యాదవ్

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నోడల్ అధికారి మోహన్ కృష్ణ దగ్గరకు వెళ్ళి,ఎన్నికల ప్రచార భాగంలో పర్మిషన్ తీసుకోవడానికి కార్యాలయంకు వెళ్లిన వారికి సరైన సమాచారం ఇవ్వకుండా పొంతన లేని సమాచారం ఇస్తూ,సమాచారం లో నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్న నోడల్ అధికారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరుణాకర్ యాదవ్ ఫిర్యాదు చేశారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన చైర్మన్ వరప్రసాద్



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల స్థానిక జండామాన్ ఏరియాలోని జామియా మసీద్ వద్ద మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సొంత నిధులతో రంజాన్ పండుగ సందర్భంగా సుమారు 70 పేద ముస్లిం కుటుం బాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళ్లితే మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ స్థానిక జామియా మసీద్ చేరుకోగా వైసీపీ ముస్లిం అధ్య క్షులు నూరుల్లాహ్ రాష్ట్ర నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసూల్ ఆతిక్ మసీదు ముత్తవల్లీ షబ్బీర్ మరియు ముస్లిం సోదరులు చైర్మన్ వరప్రసాద్ కి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. నూరుల్లాహ్ మాట్లాడుతూ చైర్మన్ వరప్రసాద్ సేవలు మరచిపోలేము కరోనా సమయంలో కూడా సుమారు 100 స్వర్ణకార కుటుంబాలకు పేద ప్రజలకు నిత్యవసర సరు కులు అందించారు. అలాగే నాలుగు సంవత్సరముల నుంచి ముస్లిం పేద ప్రజ లు కూడా పండగ రోజు సంతోషంగా ఉండాలని ప్రతి సంవత్సరం సుమారు 70 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇస్తూ పేద ప్రజలపై తమ ప్రేమాభిమానాన్ని చాటుకుంటున్నారు చైర్మన్ వరప్రసాద్ కోసం ప్రతి ముస్లిం కుటుంబం అల్లాహ్‌తో ప్రార్థన చేయాలని ప్రతి సంవత్సరం ముస్లిం కుటుంబా లకు తన వంతుగా సహాయం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కి ధన్య వాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు ఖాదర్ వలీ, షఫీ నూరు, ఖలీల్, సలాం, డోనాల్డ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కొనిరెడ్డి రాజీనామా



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ స్థానిక నియోజకవర్గ వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి అసమ్మతి నేతగా ముద్రపడ్డ కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇందుకు సంబంధించిన రాజీనామా పత్రాన్ని కడపలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేయర్ సురేష్ బాబుకు అందజేశారు. రాజీనామా లేఖ సారాంశం ప్రకారం గడచిన కొద్ది దశాబ్దాల కాలంగా వైయస్ కుటుంబానికి తాను విధేయుడుగా ఉంటూ, రాజశేఖర్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ పార్టీకి, ఆయన మరణానంతరం ఆయన తనయుడు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి విధేయుడుగా ఉంటూ, తాను కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైనట్లు, ఈ క్రమంలో జరిగిన కొన్ని పరిణామాలు, వార్డ్ మెంబర్లకు కొనుగోళ్లు, వర్గ విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లును విభేదిస్తూ తాను తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ లేఖలో పొందుపరిచారు. శనివారం నియోజకవర్గానికి రానున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోనున్నట్లు స్పష్టమవుతోంది.

## రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం ఉద్యమిద్దాం :డిఎం ఓబులేసు




కడప అర్బన్, మేజర్‌న్యూస్: దశాబ్ద కాలంగా ఓట్లు సీట్ల రాజకీ య కారణమే రాయలసీమ వెనుకబాటు తనానికి నిదర్శనమని రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం భుజం భుజం కలిపి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు తెలిపారు. గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య (జిఆర్ ఎస్ వై ఎఫ్):రాష్ట్ర కమిటీ ఎంపికకు గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనరు అంజనేయులు, కో కన్వీనర్ ఓబయ్య, బ్లడ్ టు లివ్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టుపోగుల పవన్ కుమార్ పరిశీలకులుగా వ్యవహరించారుఈ సందర్భంగా గ్రేటర్ యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర విభజన చట్టంలో సీమకు ఇచ్చిన ఏ హామీని అమలు చేసిన దాఖలా లేవన్నారు దేశంలోనే అత్యంత వెనుకబ డిన రాయలసీమ ప్రాంతానికి లక్ష కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాయలసీమ కరువు వలసలు ఆత్మహత్యల నివారణకు విభజన చట్టంలోని కడప ఉక్కు ప్రభుత్వ రంగంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు స్థానిక పరిశ్రమలలో 70 శాతం సీమ ప్రజలకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం ఉచిత నిర్బంధ విద్య అమలు కోసం, అందరికీ ప్రభుత్వ పథకాల అమలుకై రానున్న రోజుల్లో గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య పోరాటాలకు నడుం బిగిస్తోందని తెలిపారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



కలసపాడు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలస పాడులో క్రైస్తవులు ఎంతో ప్రతిష్టాత్మకంగా శుభ శుక్రవా రం గుడ్ ఫ్రైడే వేడుకల ను అత్యంత ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కలస పాడు లోని సి.యస్.ఐ.చర్చిలో గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. సీ ఎస్ ఐ చర్చి గురువులు సంజయ్ మధు ఆశిష్ గాబ్రియేల్ భక్తు లకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా రెవరెండ్ శాలిని మోహన్,భక్తులకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. సిలువ యాగం యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సిలువలో ఏసు క్రీస్తు ప్రభువు మానవాళి మనుగడకు తన ప్రాణాన్ని సిలువలో పలికిన ఏడు మాటలను,వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కలసపాడు లోని విశ్వాసులు సంఘ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా ఈ రోజు పులివెం దుల తెలుగుదేశం పార్టీ కా ర్యాలయంలో టీడీపీ జెండా ఎగరవేసిన పులి వెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి సోదరుడు మారెడ్డి జయ భారత రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి. ఈ సంద ర్భంగా తెలుగు ప్రజలకు తెలుగుదేశం పార్టీని నాలుగు దశాబ్దాలుగా తమ భుజాల మీద మోస్తున్న కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదములు తెలియ జేస్తూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, పులివెందుల టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటామిరెడ్డి, పులివెందుల పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ఆధ్వర్యంలో 42వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల నడుమ నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరద టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ, పార్టీ స్థాపించిన ఆది కాలంలోనే టిడిపి అధికారంలోకి వచ్చిందని, తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిలు సీఎం సురేష్ నాయుడు, వివిస్ ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, యువ నాయకులు కొండారెడ్డి, బచ్చల ప్రతాప్, మైనారిటీ నాయకులు ఖలీల్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



సిద్దవటం, మేజర్‌న్యూస్ : సిద్దవటం మండలం మాధవరం-1మేజర్ గ్రామపంచాయతీ నందు శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగమునిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు, కార్యక్రమంలో భాగంగా ముందుగా అన్న నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి జింక శివ, మునగపాటి రఘు, సుబ్రమణ్యం, కుచేలయ్య, యువ నాయకులు పి అయ్యప్ప నాయుడు లక్ష్మీ నరసయ్య, జ్యోతి సుబ్బారెడ్డి, కదిరుల్లా, రామకృష్ణ, కొండవీటి సింహం, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపికి వైకాపా, టీడీపీ తొత్తులు

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: బిజెపితో తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష పొత్తు కాగా, వైకాపాది పరోక్ష పొత్తు అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేనలు బిజెపికి కట్టుబానిసలని పేర్కొన్నారు. బిజెపికి రాష్ట్రంలో ఏ మాత్రం బలం లేదని, అలాంటి బిజెపితో ప్రాంతీయ పార్టీలు ప్రాకులాడడం శోచనీయమన్నారు. విభజన అంశాలను నీరుగార్చిన బిజెపి రాష్ట్రానికి నెంబర్ వన్ ద్రోహి అని ధ్వజమెత్తారు. ప్రాంతీయ పార్టీలైన మూడు పార్టీలకు ఓటు వేసిన పరోక్షంగా బిజెపికి వేసినట్లేనని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. విభజన అంశాలు అమలు, ప్రత్యేక హోదా అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవం



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జ్యోతి బస్టాండులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికిపూలమాలవేసిఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం డి మస్తాన్, బి.కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ, దేరంగుల నారాయణ, సుకుమార్, మొటుకు శివ, రియాజ్ ఖాన్, గంజి మోహన, చావుడి కిట్టన్న, సిద్దప్ప నాయుడు, శిల్పా అంజి, రఘునాథ, ఓబులేసు, మనోహర్ నాయుడు, అమర్నాథ్ రెడ్డి, రమణారెడ్డి , గట్టు భాస్కర్ రెడ్డి, గట్టు రెడ్డెన్న, శత్రుఘ్న, పద్మనాభం, శివరాజ్, సుబ్బిరెడ్డి, రామ్ రెడ్డి, దేవుడు నాగరాజు, రాజా చకనా, కురువ ప్రకాష్, కుడుం ఆదిత్య, రంజిత్, శరత్, సూరి, మహేష్ నాయుడు, శీనప్ప, బీరంగి గోపి, వంశి, శ్రీరాములు, రంగనాథ్, జయన్న, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రాచమల్లు బహిరంగ లేఖ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 వరకు నియోజకవర్గ పరిధిలో ఏ అభివృద్ధి చేశారో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తెలపాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కరపత్రం విడుదల చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరుకు చేరుకోనున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాఘలం యాత్రలో భాగంగా రాచమల్లు విడుదల చేసిన ఈ కరపత్రం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014 నుండి 19 వరకు రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఉండగా, ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గా ప్రస్తుత టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఉన్నారని గుర్తుచేస్తూ, నాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఆరోపణలు గుప్పిస్తూ, డ్వాక్రా మహిళలకు, రైతులకు, నిరుద్యోగ యువతకు, చేనేత కార్మికులకు ఎలాంటి లబ్ధి చేకూర్చారో ఇక్కడి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలా కాని ఎడల ఓటు అభ్యర్థించే అర్హత చంద్రబాబు నాయుడుకు లేదని ఆయన అన్నారు. ఈ సమావేశం లో పోరెడ్డి నరసింహ రెడ్డి, శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచి కొకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల బాధ్యుడు మేకల మోహన్ రెడ్డి యర్రగుంట్ల టౌన్ పట్టణ అధ్యక్షుడు సన్నపురెడ్డి సంజీవరెడ్డి, త నాయకులు రమేష్ నాయుడు, మైనార్టీ నా యకుడు షేక్, తెలుగు దేశం పార్టీ నాయకులు నాగభూషణం రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### హాజరైన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. మదనపల్లె పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా నివాసం వద్ద పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి పార్టీ జెండాను ఎగుర వేసి వందనం గావించారు.ఇందులో భాగంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దేవతా నగర్ రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాళగిరి దొరస్వామి నాయుడు అధ్యక్షతన షాజహాన్ బాషా ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు,కార్యకర్తలకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి, బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన పార్టీ టిడిపి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. టిడిపి అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మే నెలలో జరగనున్న శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో వైకాపాను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంటు అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వవైభవాన్ని తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప,నాదెళ్ల విద్యాసాగర్,బాలు స్వామి,ముసలి కుంట నాగయ్య,నీలకంఠ,పూల మురళి,నాగూర్ వలి,షంషీర్,కురబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బెల్లె రెడ్డి ప్రసాద్, జంగాల శివరాం రాయల్,జయరాం యాదవ్,వెంకటరమణ యాదవ్, శ్రీరాములు, విజయమ్మ,రెడ్డి బా, హసీనా,రామక్రిష్ణ,నవీన్ చౌదరి,హోటల్ శంకర్, భాస్కర్, జీవి నాయుడు, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సూర్య
www.SURYAA.com

**గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుపబడుతున్న**

**సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను**

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం : పిటిఎం, కలికిరి, వాయల్పాడు, కలకడ, గుర్రంకొండ

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# బలిజలకు మరింత రాజకీయ ప్రాధాన్యత కల్పించండి

### మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి
### రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: బలిజలకు ప్రాంతాల వారీగా సీట్ల కేటాయిం పులో అభద్రతను తొలగించి న్యాయం చేయాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురువారం రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు, రాయచోటి, రాజంపేట నియోజకవర్గాల్లో ఉన్న సుమారు 3.5 లక్ష ఓటర్లుగా ఉన్న బలిజ కులస్తులు టీడీపీ, జనసేన,బీజెపీ నుండి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు ఆశించి భంగపడ్డామన్నారని, కానీ బలిజలు ఎప్పుడూ పార్టీకి విధేయతో కూడిన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు చెప్పుకో దగిన పదవులు, అవకాశాలు లేకపోవడంతో తమ సామాజిక వర్గంలో ఆవేదన, అభద్రతబావం ఏర్పడిందన్నారు. రాజంపేట,అసెంబ్లీ నియోజ కవర్గాల వారీగా ఏ ఒక్కరికి నేటి వరకు పార్లమెంట్, అసెంబ్లీలో గానీ ఒక్క పదవి లేదన్నారు. బీసీ,ఎస్సి, ఎస్టి, మైనారిటీ కమిటీలు వేసిన ఒక్క ఓసి కమిటీ కూడా లేదని, బలిజ కులంలో చాలా వరకూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వారికి యంఎస్ఎంఈ స్కీమ్స్, ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని వారి దృష్టికి తీసుకువచ్చారు. చదువుల విషయంలో తమ పిల్లలకు రిజర్వేషన్లు లేని కారణంగా ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలను అందుకోలేక పోతున్నారని వివరించారు.ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ స్థాపించి బలిజ, కాపు, తెలగ,ఒంటరి కులాలకు స్వయం ఉపాధి పథకం క్రింద రుణాలు,విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జాబ్స్ ఇవ్వడం జరిగింది కానీ అవి కొంత వరకే పరిమితం అన్నారు.రాజకీయంగా బలిజ రాజకీయ నాయకులకు సముచిత స్థానం కల్పించి గౌరవప్రదమైన స్థానంలో నిలపాలని కోరారు.వీటిని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

# చంద్రబాబు ప్రజాగళం సభకు ప్రజల నుండి అనూహ్య స్పందన

### మదనపల్లెలో షాజహాన్ బాషా గెలుపు ఏకపక్షమే
### పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లెలో ఎన్నడూ లేనంత జన ప్రభంజనం కనిపించిందని, ప్రభుత్వంపై కసి, కోపం ఇక్కడ కనిపిస్తోంది. ఈ ఐదు సంవత్సరాలలో జగన్ జనంపై ధరల బాదుడే, బాదుడు అని, మదనపల్లె జిల్లా కేంద్రం చేస్తామని సాక్షాత్తూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మదనపల్లె సభలో ప్రకటించడం, సభకు ఎన్నడూ లేనంతగా ప్రజానీకం రావడం జరిగిందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.నిమ్మనపల్లె సర్కిల్ నందు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ప్రజలు గ్రహించి స్వచ్ఛందంగా బెంగుళూరు బస్టాండు సమావేశానికి విచ్చేశారని పేర్కొన్నారు. సభ వేదికగా సిఎం జగన్మోహన్ రెడ్డి పాలన వైఫల్యాలు ఎండగట్టి, ఎన్‌డిఏ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందని వివరించారు. మదనపల్లె జిల్లాపై స్పష్టమైన హామి ఇస్తూ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటానే మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించారని ఇది ప్రజలు అందరూ హర్షించదగిన విషయమన్నారు.మైనారిటీ హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా,మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు.మరోవైపు ఎన్నికల అధికారులు పక్షపాత ధోరణితో మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ వాహనాలు తనిఖీ చేయడాన్ని తప్పుబట్టారు.అదే సమయంలో అక్కడ రామకృష్ణారెడ్డి వాహనాలు స్వేచ్ఛగా తిరిగేందుకు అనుమతి ఇవ్వడం పక్షపాత ధోరణి అన్నారు.ఇంకో వైపు చంద్రగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున తాయిలాలు పట్టుబడితే ఎన్నికల సామాగ్రి పేర్కొనడం ఎన్నికల అధికారుల ఏకపక్షంగా పని చేస్తున్నారడానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో నవీన్ చౌదరి,రాజన్న,రెడ్డెప్ప,రామమూర్తి,చలపతి రావు, ఆనంద, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ కు చంద్రబాబు ఆత్మీయ పలకరింపు



మదనపల్లె, మేజర్‌న్యూస్: త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం పేరిట భారీ బహిరంగ సభల నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం, బెంగళూరు బస్టాండులో జరిగిన ప్రజాగళం సభకు చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ ను ఎంతో ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు. రాజకీయాల్లో ఎంతో హుందాతనం కలిగిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు.ఆయన సుదీర్ఘ ప్రసంగం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆయన వివరించిన తీరు అద్భుతంగా ఉందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు,ప్రజల శ్రేయస్సు కోసం చంద్రబాబు ఆరాటపడుతున్నారని,ఆయన నాయకత్వం ఏపీకి ఎంతో అవసరం అని గుర్తుచేశారు.ఆయన సూచనలతో మూడు పార్టీల నాయకులు కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం విజయానికి కృషి చేయాలన్నారు.ఆయన సూచనలు,సలహాలు తనకు రాజకీయంగా ఎంతో దోహదపడతాయన్నారు.

# రామాచార్లపల్లిలో వైకాపా ఎన్నికల ప్రచారం

### ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్‌కు అపూర్వ స్వాగతం



మదనపల్లె,మేజర్‌న్యూస్ : సంక్షేమ పాలనతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వైకాపా నాయకులు కితాబునిచ్చారు.మదనపల్లి మండలం,రామాచార్లపల్లి పంచాయతీలో జననీరాజనాల మధ్య వైకాపా శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం రాత్రి ఆర్బికే చైర్మన్ కత్తి రాజ కిశోర్ చంద్రదేవ్ (కత్తిరాజు), సర్పంచులు లక్ష్మీదేవి,ఎంపిటిసీ బి.రెడ్డెమ్మ మహిళలు హారతులు,మంగళ వాయిద్యాల నడుమ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలకు అపూర్వ స్వాగతం పలికారు. వైఎస్సార్సిపి ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులన్నీ సంయుక్తంగా ప్రచారంలో మమేకం కావడం జరిగింది.గడపగడపకు వెళ్లి,ప్రతి ఇంటి సభ్యులను కలుసుకొని కరపత్రాలను పంచిపెట్టి ఐదు సంవత్సరాలు కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం ముందుకు సాగింది.మే నెలలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరించి ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు రావడం జరిగిందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ప్రతి పేద కుటుంబానికి ప్రతి గడపకు రాజకీయాలకు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు,అభివృద్ధి పలాలు యధావిధిగా అందాలంటే అది జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి గడపకు వచ్చి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించి ప్రజల ఆశీర్వాదాన్ని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు.తనకు ప్రజలు అండగా నిలిచి ఆదరిస్తే ఐదేళ్లపాటు సంక్షేమ ఫలాలను అభివృద్ధి పథకాలను ఎలాంటి వివక్ష లేకుండా పూర్తి సమయం ప్రజలకు అందుబాటులో ఉండి ఆదర్శవంతంగా సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి,మండల ఆర్బికే చైర్మన్ కత్తిరాజు,యువ నాయకులు శశాంక్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సిద్ధల దీపా వేమారెడ్డి, కరుణాకర్ రెడ్డి,శరత్ రెడ్డి,ఈశ్వరయ్య,దండు కృష్ణారెడ్డి,మునిసిపల్ కౌన్సిలర్లు రాజేష్, ఆంజనేయులు, కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు, కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్ మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లె చంద్రబాబు ప్రజాగళం సభకు స్పందన కరవు

### ఎన్.ఆర్.సి,సీఏఏలపై ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టారు
### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,వైకాపా నేతలు విమర్శలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజాగళం చంద్రబాబు సభకు నామ మాత్రపు స్పందన వచ్చిందని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక సొసైటీ కాలనీలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏతో కలసి ఉండటం వలన ముస్లిం మైనార్టీలు సమావేశానికి దూరంగా ఉన్నారన్నారు. ఎన్.ఆర్.సి,సీఏ ఏలపై ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టాలని చూడడం వల్లనే వారు సభకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. మైనార్టీలు నమ్మే పరిస్థితి లేదనడానికి ప్రజాగళం సభే నిదర్శనమన్నారు.దీనిపై పార్టీ అధినేత కూడ అసంతృప్తిని వ్యక్తం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు.వైకాపా ఏమి అభివృద్ధి చేసిందో తెలుసుకోవాలంటే ప్రజాక్షేత్రంలో ప్రజలను అడిగితే వాళ్లే చెబుతారన్నారు.జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థ ద్వారా నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ఉంటే ప్రతిపక్ష నేత పొరుగు రాష్ట్రంలో ఉంటే వాలంటీర్ల ద్వారా ప్రతి కుటుంబానికి అభయం ఇచ్చిన ఘనత జగనన్నదేనన్నారు.హెరిటేజ్ కోసం చంద్రబాబు ప్రభుత్వ డైరీలను నిర్వీర్యం చేస్తే అమూల్ ద్వారా ప్రభుత్వ డైరీలకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనన్నారు.ఇప్పటికే మదనపల్లెకు మెడికల్ కళాశాల మరియు బిటీ యూనివర్సిటీని తీసుకువచ్చి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎంపీ మిథున్ రెడ్డికి ఉందన్నారు.ఎపిఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాంతో పాటు వైకాపా నాయకులు మాట్లాడుతూ గతంలో ప్యాకేజీ ముద్దు,హొదా వద్దన్న చంద్రబాబు నేడు ఓట్ల కోసం మాటమార్చాలని విమర్శించారు. తాగుసాగునీటి కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంటే వాటిని కోర్టుల ద్వారా అడ్డుకున్న ఘనత టిడిపిదేనని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, నూర్ అజాం, వైకాపా కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా తొట్లి వెంకటరమణ రెడ్డి విజయం

### - న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : న్యాయవాదుల పరిష్కారానికి కృషి చేస్తామని మదనపల్లె న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తొట్లి వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మదనపల్లె కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘం భవనంలో న్యాయవాదుల సంఘం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా తోట్లి వెంకటరమణ రెడ్డి అధిక మెజారిటీతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంటుగా కాలం రఘుపతి, జనరల్ సెక్రటరీగా భయ్యారెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్ బాబు, లైబ్రరీ సెక్రటరీ ప్రసాద్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ వేణు గోపాల్, లేడి రెప్రజెంటేటివ్ సుజాతలు ఎన్నికయ్యారు. ఈసి మెంబర్లగా మేడా లక్ష్మీకాంత్, శైలజ, కరీముల్లా, సయ్యద్, కరీముల్లా, పర్వేజ్ అహమ్మద్, సోమశేఖర్, శివశంకర్, మంజునాధ్, యశ్వంత్ క్రిష్ణ ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలిపి పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు తొట్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.మహిళ న్యాయవాదుల భవనం పూర్తి చేస్తామని ప్రకటించారు. న్యాయవాదుల పక్కాగృహాల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును గట్టిగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు.తన విజయానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.

## భక్తిశ్రద్ధలతో సిలువ మార్గం, కల్వరి యాత్ర

ఫాదర్లు ఎండి ప్రసాద్ రావు, గుడిమే దేవసహాయం



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: గుడ్ ఫ్రైడే సందర్భంగా శుభ శుక్రవారం నగరంలోని పలు చర్చీలలో క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఇందులో భాగంగా మరియా పురం కథిడ్రల్ చర్చి, ఆరోగ్య మాత పుణ్య క్షేత్రం, డాన్ బోస్కో అంతోని వారి చర్చి, మాసాయిపేట సెయింట్ జాన్స్ చర్చిలలో కల్వరి యాత్ర సిలువ మార్గం నిర్వహించారు ఈ సందర్భంగా ఫాదర్ గుడిమె దేవ సహాయం, ఎం.డి ప్రసాద్ రావులు మాట్లాడుతూ సకల పాప మానవాళి విముక్తి కోసం, క్రీస్తు ప్రభువు కటోరమైన సిలువ శ్రమలను భరించి నీకోసం మరణించి నీకు రక్షణను ప్రసాదించా దని చెప్పారు నగరంలోని డాన్ బోస్కో ఐటిఐ నుండి ఆరోగ్యమాత వరకు, అంథోని నగర్ నుండి మాసాపేట సర్కిల్ మీదుగా చర్చి వరకు 14 గట్టాల సిలువ మార్గాన్ని ప్రదర్శించారు. అనంతరం సిలువపై పలికిన ఏడు మాటలు సిలువ ముద్దు కార్యక్రమాలు నిర్వహించా మన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,నీకోసం నీ పాపాముల కోసం, నీకు నిత్యా రక్షణను అనుగ్రహించాలని, క్రీస్తు ప్రభువు తన ప్రాణాన్ని బలిగా సమర్పించారని, ఆ కారణం చేతనే నీకు శుభము చేకూరిందని అందుకనే నేడు సకల ప్రజలకు శుభశుక్రవారం గా పిలువబడుతు న్నారని వారు తెలిపారు. నీ పాపాల కోసం క్రీస్తు ప్రభువు మరణించారు కనుక ఇకమీదట మళ్లీ పాపం చేయకుండా క్రీస్తు ప్రభువు చూపిన మోక్షమార్గంలో నడుచుకోవాలని వారు సూచించారు కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ ఫాదర్ సన్ ఫాదర్ నాగిపోకు బాబు, ఫాదర్ సల్ల మనోహర్ ఆరోగ్యమాత, జేఎంజె అమ్మగార్లు చర్చి పెద్దలు శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## బలిజలకు రాజకీయ అభ్యున్నతికి సహకరించండి

- చంద్రబాబు నాయుడుకి రేగడి ప్రసాద్ కుమార్ వినతి



మదనపల్లె, మేజర్‌న్యూస్: బలిజలకు ప్రాంతాల వారీగా సీట్ల కేటాయింపులో అభద్రతను తొలగించి న్యాయం చేయాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురువారం రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు, రాయచోటి,రాజంపేట నియోజకవర్గాల్లో ఉన్న సుమారు 3.5 లక్ష ఓటర్లుగా ఉన్న బలిజ కులస్తులు టీడీపీ,జనసేన,బీజేపీ నుండి అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థానాలు ఆశించి భంగపడ్డామన్నారని,కానీ బలిజలు ఎప్పుడూ పార్టీకి విధేయతతో కూడిన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు చెప్పుకోదగిన పదవులు,అవకాశాలు లేకపోవడంతో తమ సామాజిక వర్గంలో ఆవేదన,అభద్రతబావం ఏర్పడిందన్నారు. రాజంపేట మరియు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏ ఒక్కరికి నేటి వరకు పార్లమెంట్ మరియు అసెంబ్లీలో గానీ ఒక్క పదవి లేదన్నారు. బీసీ,ఎస్సి,ఎస్టి,మైనారిటీ కమిటీలు వేసిన ఒక్క ఓసి కమిటీ కూడా లేదని,బలిజ కులంలో చాలా వరకూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వారికి యంఎస్ఎంఈ స్కీమ్స్,ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని వారి దృష్టికి తీసుకువచ్చారు. చదువుల విషయంలో తమ పిల్లలకు రిజర్వేషన్లు లేని కారణంగా ఉన్నత విద్య,ప్రభుత్వ ఉద్యోగాలను అందుకోలేక పోతున్నారని వివరించారు. ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ స్థాపించి బలిజ,కాపు,తెలగ,ఒంటరి కులాలకు స్వయం ఉపాధి పథకం క్రింద రుణాలు, విదేశీ విద్య,స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జాబ్స్ ఇవ్వడం జరిగింది కానీ అవి కొంత వరకే పరిమితం అన్నారు. రాజకీయంగా బలిజ రాజకీయ నాయకులకు సముచిత స్థానం కల్పించి గౌరవప్రదమైన స్థానంలో నిలపాలని కోరారు. వీటిని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

## రామాపురంలో పోలీస్ కవాతు నిర్వహించిన సీ ఐ గంగానాధ బాబు



రామాపురం మేజర్‌న్యూస్: 2024 మేలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి ఉన్నతాధికారుల ఆదేశం మేరకు 60 మంది కేంద్ర బలగాలుతో మండల కేంద్రంలో లక్కిరెడ్డిపల్లె సీఐ గంగనాధ బాబు రామాపురం ఎస్ఐ ఎల్వి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మండలములోని సమస్యాత్మక గ్రామాలైన ఎర్రం రెడ్డి గారి పల్లి కల్పనాయి చెరువు భయ్యా రెడ్డి గారి పల్లి, కొత్తపల్లి చిట్లూరు మండల కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహించారు ఓటర్లు పోలింగ్ కేంద్రాల కు వెళ్లి నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి శాంతిభద్రతలు కల్పించేందుకు పోలీస్ మార్చ్ నిర్వహించినట్లు వారుతెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడ్ అమలు ఫిర్యాదుల పరిష్కారం

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 273 ఫిర్యాదులు అందగా.. 266 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 29-03-2024 (శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 273 ఫిర్యాదులు అందగా.. 266 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 7 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 59 ఫిర్యాదులు అందగా.. 53 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 6 ప్రోగ్రెస్ లోవున్నాయి. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 40 ఫిర్యాదులు అందగా.. 40 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్. జి.పి.ఎస్.(1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 143 ఫిర్యాదులు అందగా 142 పరిష్కరించడం జరిగింది. 1 ప్రోగ్రెస్ లో ఉంది. సోసియల్ మీడియా ద్వారా 16 ఫిర్యాదులు అందగా... 16 పరిష్కరమయ్యాయి. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (29-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.1,09,89,640 ల మేర నగదు, రూ.54,06,904 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 186 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది.

## వికలాంగుల కాలనీ ఏర్పాటు చేసేదాకా పోరాడుతాం

బద్వేలు మేజర్ న్యూస్: పట్టు పట్టి అధికారులను మభ్యపెట్టి వికలాంగుల గుడిసెలను కూల్చివేసిన నోబుల్ శంకర్ రెడ్డి అక్రమ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి.సిపిఐ డిమాండ్ బద్వేలు పట్టణంలో ప్రత్యేక వికలాంగుల కాలనీ ఏర్పాటు చేసేంతవరకు పోరాడుతామని సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దల్లపల్లి బాలు పేర్కొన్నాడు. ఈరోజు ఏర్పాటుచేసిన వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో 1100 మంది నిరుపేదలైన వికలాంగులు ఉన్నారని, వారి ఇంటి పట్టాల కోసం దశాబ్దాల కాలంగా రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగిన అధికారులు చొరవ చూపి న్యాయం చేయకపోవడం శోచనీయమన్నాడు. కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారి గతి లేని పరిస్థితిలో స్వచ్ఛందంగా వికలాంగుల అందరూ కలిసి పట్టణంలో గుడిసెలు వేసుకుంటే కడుపు మండిన అధికారులు కరుణ లేకుండా వారు వేసుకున్న గుడిసెలను తొలగించి దాడి చేయడం దుర్మార్గమని ఆయన అన్నాడు వికలాంగులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని కాపురం ఉంటే ఓర్వలేని అధికార పార్టీ నాయకుడు నోబుల్ శంకర్ రెడ్డి వాటిని కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటరమణ, ముత్యాల రమణయ్య, నర సింహ, వికలాంగుల కార్యదర్శి కదిరుల్ల వెంకటసుబ్బయ్య కడప చిన్న మౌలాలి,ఖాదర భాష,రమణయ్య రామసుబ్బయ్య పెంచలయ్య, బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి పాపముల విముక్తి కోసమే క్రీస్తు ప్రాణ త్యాగం



కడప రూరల్, మేజర్‌న్యూస్ నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ సంఘ పెద్దల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే కార్యక్రమం ప్రజల క్షేమం కొరకు ప్రార్థనలు చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల ఆంతర్యాన్ని వివరించారు. మానవుల పాపము విముక్తి చేయడానికి యేసు ప్రభువు మరణంలో సహితం విజయం పొందినట్లుగా ఆయన వద్దకు వచ్చిన వారందరికీ విజయాన్ని అందిస్తూ ఆయనపై విశ్వాసం కలిగి జీవిస్తే ఆయన రక్తం చేత కడిగి పవిత్రులుగా చేసి దైవ రాజ్యానికి చేరుస్తాడని అన్నారు. ప్రభు చల్లని దీవెనలు ప్రజలందరూ పొందు కోవలని వర్ణించారు. అనంతరం ఉపవాసంలో వున్న భక్తులందరికీ చల్లని పానీయాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.రవితేజ, డి.సుధాకర్, ఎ.రవి, శాంతిరాజు, రోజా, అగస్టిన్, లీలావతి, మహిమ, పార్వతమ్మ, సుంకమ్మ, కడప నలుమూలల నుంచి భక్తులు చేరుకుని కృపా కాలనీ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థన చేశారు.

## రాజ్యాంగ విలువలను కాపాడాలంటే ఇండియా కూటమిని గెలిపించండి : సిపిఐ



రాజంపేట మేజర్‌న్యూస్ : దేశంలో రాష్ట్రంలోను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ఇండియా కూటమిని బలపరిచి ఓట్లు వేసి గెలిపించి చట్ట సభలకు పంపించాలని శుక్రవారం ఉదయం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు ఓటర్లకు పిలుపునిచ్చారు. సమావేశాన్ని ఉద్దేశించి పి ఎల్ నరసింహులు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్లో రాజ్యాంగ పరిరక్షణ కొరకు కమ్యూనిస్టు పార్టీలో బలపరుస్తున్న ఇండియా కూటమిని గెలిపించి చట్టా సభలకు పంపించడం ద్వారా భారతదేశ స్వాతంత్ర సార్వభౌమాధికారాన్ని రాజ్యాంగాన్ని కాపాడడం జరుగుతుందని. దేశంలో గత పది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం డబల్ ఇంజన్ ప్రభుత్వం అని చెప్పుకునే మాటలు తప్పితే ఈ దేశంలో నిరుద్యోగులకు ఉపాధి చూపించలేకపోయిందని, దేశంలో ఉన్నటువంటి యువతలో 85% నిరుద్యోగులుగా ఉన్నారంటే ఈ దేశం అభివృద్ధి చెందిందా అని ఆయన ప్రశ్నించారు. గత 70 సంవత్సరాలలో ఈ దేశ ప్రజలు కట్టినటువంటి పన్నుల ద్వారా బ్యాంకింగ్ రంగం, రైల్వే అభివృద్ధి, టెలికాం, ఇన్సూరెన్స్, ఓడరేవులు విమానాశ్రయాలు ఐఐటీలు, భారీ పరిశ్రమలు సంపాదించి పెడితే, గత పది సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం వీటన్నిటిని కార్పొరేట్ రంగాల వారికి దారాదత్త చేశారని ఆరోపించారు. ఒక్క పెద్ద భారీ పరిశ్రమ కూడా ఈ దేశంలో నూతనంగా నిర్మించలేదని వారు ఎద్దేవా చేశారు, అలాగే రాష్ట్రంలో పరిపాలిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఒటన్లు నొక్కడం తప్పితే రోడ్డుకు పడ్డ గుంత కూడా పూడ్చలేదని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేశాడని గత ఎన్నికలలో నన్ను గెలిపించండి ఆంధ్రప్రదేశ్కు రావలసిన ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీలు, కడప ఉక్కు పరిశ్రమ, విభజన చట్టంలో పేర్కొన్న అన్నిటినీ కేంద్రం మెడలు వంచి తీసుకొని వస్తానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ఒకటి కూడ సాధించలేదని వారు విమర్శించారు. మరోపక్క ప్రతిపక్ష నేతగా ఉన్నటువంటి చంద్రబాబు రాష్ట్రానికి నరేంద్ర మోడీ ఏం చేశారని వాళ్ల జత కట్టి ఈరోజు ఎన్నికలలో పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రానికి దేశానికి అన్యాయం చేస్తున్నటువంటి పార్టీలను తరిమికొట్టాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమిని బలపరచాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా, రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, రాజంపేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, సభ్యులు జీవీ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండపేట రామాలయంలో 1న కలియుగ పావన గౌర హరి ఆవిర్భావ తిది మహోత్సవం



చెన్నూరు మేజర్‌న్యూస్: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం( ఇస్కాన్) కొండపేట ఇస్కాన్ సంస్థాపకచార్యులు కృష్ణ కృపామూర్తి ఏ.సీ.భక్తి వేదాంత స్వామి ప్రభుపాద వారిచే ఏప్రిల్ 1న కొండపేట రామాలయంలో కలియుగ పావన గౌర హరి ఆవిర్భావ తిథి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కొండపేట అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల సోదర సోదరీమణులందరిని ఆహ్వానిస్తున్నా మన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి గ్రామంలో నగర సంకీర్తన 6 40 నిమిషాలకు మహా శంఖాభిషేకం,మహా పుష్పాభిషేకం,7 గంటల 20 నిమిషాలకు భగవద్గీత ప్రవచనం,7 45 నిమిషాలకు గౌర హారతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6 30 గంటల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ జరుగు తుందన్నారు. శనివారం యూత్ ప్రోగ్రాం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసాభివృద్ధి కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివారం రోజున సత్సంగం ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు హరే నామ సంకీర్తన భగవద్గీత ప్రవచనం అనంతరం సాదా వితరణ జరుగుతుం దన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు గ్రామంలో నగర సంకీర్తన ప్రవచనం జరుగుతుందన్నారు. దైవదిన కార్య క్రమాల్లో భాగంగా ఉదయం 4 గంటల 30 నిమిషాల నుంచి ఉదయం 9 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 15 నిమిషాల వరకు వివిధ పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధనలు

బద్వేలు మేజర్‌న్యూస్: స్థానిక సి.ఎస్.ఐ సెయింట్ పాల్ పట్టణాలయంలో గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని అలనాడు క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను భక్తిశ్రద్ధలతో ఆచరించడం జరిగినది స్థానిక సంఘ కాపరి ఛైర్మన్ రెవరెండ్ ఎం ఎఫ్ ఎస్ ఆనందకుమార్ గురువుల వారు, ప్రెస్బెటర్ రెవరెండ్ జి డబ్ల్యు ఎస్ స్వరాజ్ జీవన్ బాబు గురువులు వారు శ్రీమతి సరళ సలోమి గురువులమ్మ క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను సంఘమునకు బైబిల్లోని సత్యాలను సవివరముగా వివరిస్తూ బోధించడం జరిగినది పట్టణంలోని అనేక ప్రాంతంలో నుండి చాలామంది ప్రజలు సంఘ సభ్యులు ఈ ఆరాధనలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సిలువ ధ్యానాలను ధ్యానించడం జరిగినది. ఈ ఐలమ్మ కాలనీలో జరిగిన కార్యక్రమంలో బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొన్నారు సిఎస్ఐ చర్చి పరిపాలన విభాగపు సెక్రటరీ జి.కే.ఏ ఎడ్వర్డ్ ట్రెజరర్ ఎం సునీల్ కుమార్, కౌన్సిల్ మెంబర్ జ్యోతి, ప్రేమ్ స్వరాజ్, సిరంగి దేవానందం, సుజాత, స్థానిక స్థానిక సంఘ సభ్యులు, కోయిర్ సభ్యులు పాల్గొన్నారు ఆరాధనలో పాల్గొన్న వారికందరికీ అల్లూరి మోహన్ ప్రేమ విందు ఏర్పాటు చేయడమైనది

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన వేలూరు



లింగాల మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లింగాల గ్రామంలోని ఫాతిమా మసీదులో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాస రెడ్డి శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామంలోకి విచ్చేసిన శ్రీనివాసరెడ్డికి ముస్లిం సోదరులు సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక ముస్లిం సోదరుడు భక్తి శ్రద్ధలతో 30 రోజులు పాటు ఉపవాసం ఉంటూ అల్లా దయ తమ పై ఉండాలని కోరుకుంటూ ఎంతో పవిత్రంగా రంజాన్ పండుగ జరుపుకుంటారని అటువంటి పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తొట్లి వెంకటరమణారెడ్డి ఎన్నిక

### - ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం



మదనపల్లె,మేజర్‌న్యూస్ :మదనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తొట్లి వెంకట రమణారెడ్డిని ఎన్నికైన విషయం విధితమే.ఈ నేపథ్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువ,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తొట్లి వెంకట రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్, మహిళా న్యాయ వాది మీనా కుమారి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన తొట్లి వెంకట రమణారెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు.బార్ అసోసియేషన్ అభివృద్ధికి, అందరికి న్యాయం అందేలా చూడటానికి తన సేవలు అందిస్తామని చెప్పడం పట్ల అయన స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం మీనా కుమారి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వెంకటరమణ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచి ఆదర్శంగా నిలవడం జరిగిందని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ లో మహిళ న్యాయవాదులకు ప్రాధాన్యత నిస్తామనడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ఈ.రవీంద్ర, మహబూబ్ పీర్,సమీర్,మొహమ్మద్ అలీ,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతిని పెంచిన పార్టీ టిడిపి

### - లంకిపల్లి గురునాథ నాయుడు,జయచంద్ర నాయుడు కితాబు



చింతపర్తి, మేజర్‌న్యూస్ : తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీనేనని టిడిపి నాయకులు లంకిపల్లి గురునాథ నాయుడు అన్నారు.తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం వాల్మీకిపురం మండలం, చింతపర్తిలో లంకిపల్లి గురునాథ నాయుడు మరియు లంకిపల్లి జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్య కర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా లంకిపల్లి జయచంద్ర నాయుడు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలుగువారిని మద్రాస్యులుగా పిలవబడుతున్న సందర్భంలో దివంగత నేత, ప్రజల ఆరాధ్య దేవుడిగా పిలవబడే ఎన్టీ రామారావు తెలుగు ప్రజల అభ్యున్నతికై తెలుగుదేశం పార్టీని స్థాపించి, రాష్ట్రంలోని పేద ప్రజలకు కూడు– గూడు – గుడ్డ ఎంతో అవసరమని, రాష్ట్రంలోని పేదప్రజల అభ్యున్నతికై పని చేశారన్నారు. రాష్ట్రంలో తెలుగు ప్రజలు ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లంకిపల్లి మధుసూదన్ నాయుడు, పెట్రోల్ బంక్ జమీర్, ద్వారకనాథ్ రెడ్డి, సర్పంచ్ మహితా శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి మరియు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

## ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు లోక రక్షణకు ఒక సందేశం

మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు నియోజకవర్గం లోని గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ఉపవాసన ప్రార్థనలతో దేవుని ఆరాధిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా గుడిపాడు గ్రామంలో చర్చిలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ క్రీస్తు మరణించిన రోజును గుడ్ ఫ్రైడేగా, పునరుత్థానంచెందిన రోజునుఈస్టర్గా క్రైస్తవులు పాటిస్తారు.మరణించిన మహనీయుడు తిరిగిలేచిన రోజు కాకుండా మరణించినరోజును శుభమైనదిగా పాటించడంవెనుక లోతైన అంతరార్థం ఉంది.ఆ త్యాగస్ఫూర్తితోఈ అనంత విశ్వాన్ని సృష్టించిన దేవుడు.ఆ సృష్టికి మకుటాయమానమైన మానవుణ్ణి కూడా సృష్టించాడు. తనసృష్టి నంతటినీ అనుభవించమన్నాడు. అందుకోసం కొన్నిహద్దులు నిర్దేశించాడు. షరతులు పెట్టాడు. వాటిని పాటించలేని మానవుడు గీత దాటాడు. అప్పటివరకూ దేవుని ఆజ్ఞకుబద్ధుడై ఉన్న మనిషి. సాతాను ప్రేరేపణ తో బలహీనక్షణాల్లో మాట మీరాడు. దానివల్ల దైవ ప్రేమను కోల్పో.యాడు. "కష్టపడితే కాని నీకు కడుపునిండదు. నీ సతితోవెళ్ళి, శ్రమించి, మనుగడ సాగించు" అంటూ దేవుడు ఆగ్రహించాడు. అలా దేవునికీ, మానవు నికీ మధ్య వేల ఏళ్ళ ఎడబాటు సంభవించింది. అయితే మానవుణ్ణి దైవం పూర్తిగావిడిచి పెట్టలేదు. ఎడబాయక ఎప్పుడూ వెన్నంటే ఉన్నాడు. ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగానైనా అంటే ప్రవక్తలద్వారా, భక్తులద్వారా, విశ్వాసుల ద్వారాతన బిడ్డలైన మానవులను సనారంలో నడిపిస్తూనే ఉన్నాడు. నజరేతుడైన యేసు



శిలువలో పడి సంస్థలో ఒక జనులారా మీ యొక్క పాపములన్నియు నేను మోయబడుదును యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు బేతేలు మందిరముమొదటి మాటగాతండ్రి, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము రెండవ మాటనేడు నీవు నాతో కూడ పరదైసులోఉందువు. మూడో మాటఅమ్మా, ఇదిగో నీ కుమారుడు,యెహాను, ఇదిగో నీ తల్ల4వ మాట:ఏలి, ఏలి, లామా సభక్తానీ( నా దేవా, నా దేవా నన్నేల చెయ్యి విడిచితివి)5 వ మాట:దప్పిగొనుచున్నాను.6 వ మాట:సమాప్తమైనది. 7వ మాట:తండ్రి, నీ చేతికి నా ఆత్మనుఅప్పగించుకొనుచున్నాను. చెప్పడం జరిగింది. క్రైస్తవులు బైబిల్ నియమాల ప్రకారం ఇప్పటికీ ఆచరణను యేసు మళ్లీ పునరుద్దానుడై తిరిగి వస్తాడని లోక రక్షకుడు మళ్లీ పుడతాడని మరణం లేని వాడని వారి ఆత్మవిశ్వాసంగా చెప్పుకోవడం జరుగుతుంది.

## జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

### నిస్సార్ అహ్మద్,నరేష్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లిలో వైఎస్ఆర్సిపి ప్రచారం జోరుగా సాగుతోంది. శుక్రవారం సాయంత్రం బసినికొండ దర్గాలో పుజలు నిర్వహించి, అనంతరం అంబేద్కర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజలు నుండి విశేష స్పందన వచ్చింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డిలకు మహిళలు మంగళ హారతులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదలకు పెత్తందారులకు జరిగే యుద్ధంలో పేదలు గెలవాలంటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని,ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ చైర్మన్ మనుజారెడ్డి,ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ నాగరాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,యువసేన హర్షవర్ధన్ రెడ్డి, యువనాయకులు బి.శశాంక్ రెడ్డి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరిముల్లా,సర్పంచులు బండి మనోహర్, ఇస్మాయిల్, అంకిశెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డి,కొప్పల రమణ,తట్టి హరి కృష్ణారెడ్డి,నారాయణ, బాబాజాన్, యస్.ఎ.రియాజ్, రహమతుల్లా, చాంద్ బాషా తవళం హరి పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

### దండు మారెమ్మ జాతరకు 20 ఆర్టీసి బస్సులు-డిపో మేనేజర్

మదనపల్లె, మేజర్‌న్యూస్ : కురబలకోట మండలం, ముదివేడులో వెలసిన దండు మారమ్మ జాతర శని, ఆదివారాల్లో జరగనున్నది. ప్రజల సౌకర్యార్థం మదనపల్లి 1డిపో జాతర సందర్భంగా మదనపల్లి – ముదివేడు మధ్య 20 బస్సులు ముదివేడు కోసువారిపల్లి మధ్య ఒక బస్సు శనివారం నుండి ఆదివారం సాయంకాలం వరకు మరియు కదిరి తేరు సందర్భంగా మదనపల్లి కదిరి మధ్య అదనంగా ఐదు బస్సులు (శనివారం) మదనపల్లి–1 డిపో నడుపుతున్నట్లు వన్ డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.